# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




[redacted]

దసరా, దీపావళి
శుభాకాంక్షలతో

[redacted]


Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]



OCTOBER 1992/4



Address Correction Requested

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

Hours

Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

($5 on every booking received in April - July will be contributed to a temple of your choice)

AMERICAN EXPRESS Travel Agency Representative

Member ASTA American Society of Travel Agents

## దాహం వేసిన కాకి

మాంఘి వేసవి. మే నెల. ఏ కాకి తోడు లేని ఒక ఏకాకి అయిన కాకికి దాహం వేసింది. విపరీతమైన దాహం. అది నీటి కోసం గాలిస్తుంది పాపం! నెత్తి మీద ఎండ మండిపోతోంది.

ఎక్కడున్నాయి నీళ్ళు? ఎక్కడుంటాయి? వర్షాకాలంలో వర్షం పడితే కదా! ఊరిబయట చెఱువులో ఉంటాయేమోనని చూసింది. లేవు సరికదా చెఱువే నోరెండిపోయి, నోరు తెరుచుకొని నీటి కోసం ఆకాశం పైపు ఆశగా చూస్తూంది. కాకి కాస్సేపు నీటికోసం గాలింపు ఆపి గాలి పీల్చుకుందామని ఒకచెట్టు మీద కూర్చుంది. కనీసం గాలి కూడా లేదు.

పోనీ ఊళ్ళోనైనా ఉండక పోతవూ అని ఆశతో కాకి ఊళ్ళోకి బయలుదేరింది. కాకి అదృష్టం బావుందనుకుంటాను. దానికి ఊరి పొలిమేరలోనే ఒక ఇంటి ఆవరణలో నీళ్ళున్న కుండ కనపడింది ఎడారిలో ఒయాసిస్ లాగా అది కిందకు దిగి వచ్చింది. పావం కుండలో నీళ్ళు చూచేసరికి దానికి చాల నిరుత్సాహం వేసింది. ఎందుకంటే ఆ కుండలో నీళ్ళు అడుగున వున్నాయి. కుండ మూతి అంచున కూర్చొని నీటి కోసం లోనికి వంగింది కాకి. కాని దానికి నీళ్ళు అందే అంత పైకి లేవు ఆ నీళ్ళు. కాస్సేపు ఏం చేయాలో పాలుపోలేదు కాకికి. మళ్ళీ ఇంకొకసారి ప్రయత్నించింది. ఊహూ లాభం లేకపోయింది. కుండను క్రిందకు పడదోయాలని ప్రయత్నించింది. కొంచెంకూడా కదలలేదు ఆ కుండ. బరువుగా వుంది. కనీసం ఉత్సాహమన్నా "నీరుగారి"పోతే దాహం తీర్చుకుందామనుకుంది కాని అలా జరగలేదు. దానికి మంచి ఆలోచన వొచ్చింది. అది ఆ ఇంటి ఆవరణ అవతల రోడ్డువేయటానికి పంచాయితీ వాళ్ళుతోలి పెట్టినరాళ్ళగుట్టచూచింది.

వెంటనే ఆ ఆలోచనను ఆచరణలో పెట్టటం మొదలెట్టింది. అది మోయగల్గిన సైజులో ఉండే రాళ్ళను ఒక్కొక్కటిగా తీసుకొచ్చి ఆ కుండలో వేయసాగింది. కొంతసేపటికి దాని శ్రమ ఫలించింది.

కాని పాపం అసలే దాహంతో ఉంది. పైగా చాలా సేపటినుంచి నీళ్ళకోసం ఊరూవాడా తిరిగింది. అందులో రాళ్ళు మోసిన శ్రమ కాకికి ఆయాసంతో సొష వచ్చి స్పృహ తప్పింది పాపం!

అదే సమయంలో ఊళ్ళో కోళ్ళను పట్టుకెళ్ళి తినటం మరిగిన ఒక నక్క దొంగ చాటుగా ఆ ఇంటి ఆవరణలోకి వచ్చింది. దానికి అక్కడి దృశ్యం చూడగానే, ఆహా ఈ రోజు నేను నా తోకే తొక్కుకొని వచ్చాను. అనుకొనిసంతోషంతో. దాహంతో అలమటించి స్పృహ తప్పిన ఆ కాకిని శుభ్రంగా స్వాహాచేసి. కడుపునిండా కుండలో ఉన్న నీళ్ళను త్రాగి తృప్తిగా త్రేల్చి. కాకి మరణానికి సంతాప సూచకంగా దాని ఈకల్ని రెండింటిని రెండు చెవుల్లో పెట్టుకొని తోకవూవుకుంటూ ఉత్సాహంగా ఆ ఇంటి ఆవరణలోంచి బయటకు వెళ్ళిపోయింది "ఆ ముసలివ్వల్లినక్క."

తన కళ్ళముందు జరిగిన ఘోరాన్ని చూడలేక ఏదైనా మబ్బుచాటుకువెళదామనుకుంటే చుట్టుప్రక్కల కనీసం ఒక మబ్బు తునకైనా కనపడక తెల్ల మొఖం వేశాడు సూర్యుడు.

—హమీద్




## వంశపారంపర్యం :

ఒక ఊర్లో చెరువు గట్టున ఒక మామిడిచెట్టు వుంది. చెరువు పక్క నుంచే పట్టణానికి పోయే రోడ్డు వుండడంతో పట్టణానికి వెళ్ళే వాళ్ళు బస్సు కోసం ఎదురు చూస్తూ ఆ మామిడిచెట్టు కింద కూర్చునేవారు. ఒక వేసవి కాలంలో ఆ మామిడి చెట్టు చాలా కాయలు కాసింది. అబ్బ ఎన్ని కాయలో అనే వారందరూ. చిన్నా పెద్దా తేడా లేకుండా కాయ కోసి రుచి చూసేవారు. అబ్బ! ఏం తీపి ఈ చెట్టు కాయ అనుకునేవారు. చిటారు కొమ్మన వుండి మనుషులకి అందని కాయల్ని చిలకలు, ఉడుతలు ఆరగించేవి.

మామిడి చెట్టు కిది చాలా విసుగ్గా వుంది. ఎంత కష్టపడి ఈ కాయల్ని కాసాను,

పెంచాను. ఒక్కటైనా నాకు మిగిలేలా లే అనుకునేది.

ఆకులలో దాచేసి ఎవరి కంటా పడకుండా చక్కటి కాయను దాచేసుకుంది. కాని బాగా పండి బంగారు పసుపు రంగుకు తిరిగాక ఆ కాయ వున్నట్టుండి చెట్టు నుంచి రాలిపోయింది.

"బంగారు తల్లీ! రాలిపోయావా! నిన్నయినా దాచుకోగలను అనుకున్నాను" అని వాపోయింది మామిడిచెట్టు.

పండు పకపక నవ్వింది. "నాకు నీలాగ చెట్టు నవ్వాలని వుందమ్మా" అంది. గాలి గుసగుస లాడింది చెట్టుతో; "పిచ్చి తల్లీ! నువ్వూ మీ అమ్మ ఓడి నుంచి జారిపడి పుట్టి పెరిగిందానవే కదా" అంది

చెరువు చెప్పింది నిండుగా "మామిడి చెట్టూ! అది చాలా సహజం. నేల తల్లిని తీసుకోని నీ పండుని. నీ ఇల్లు పదిళ్ళు అవుతాయి" అంది.

— భారతి



# తెలుగు జ్యోతి

**************************

సంపుటి: 9 అక్టోబరు 1992 సంచిక: 10

**************************

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళా సమితి



**Board of Trustees 1992 & 1993**

*President*
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (201) 334-4586
F: (201) 334-9086

*Vice President*
Mrs. Nirmala Kocherlakota
(908) 805-0674

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Satyam Srikonda
(201) 423-4444

**Committees**

*Annual Events*
Dr. Sanyasiraju Kalidindi
(908) 985-0577

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. K. Srinivasa Rao
(212) 792-6210

*Community Affairs*
Mr. Krishnamraju Vegesna
(201) 316-2546

*Youth Activities*
Mrs. Kalpana Chamarti
(201) 473-0798

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


## విషయ సూచిక


1. దాహం వేసిన కాకి.... కథ...హమీద్ ....................3
2. వంశపారంపర్యం.....కథ...భారతి ....................3
3. మామాట.. ....................4
4.. From the President.. ....................5
5. ఉత్తరాలు ....................5
6. హైదరాబాదు లేఖ..ముదిగొండ శివప్రసాద్ ....................7
7. శ్రామికగీతం...గేయం...ధనికొండ వెంకటేశ్వరి ....................7
8. 20 Questions of the month....K.V.Rao ....................9
9. Youth Page ....................11
10. అమెరికాలో మన ఐడెంటిటీ, బాధ్యతలు...శ్రీనివాస్ .... 12,13
11. ఇందిర....పెద్దకథ...యర్రగుంట్ల రఘునాథరావు...... 15 – 20
12. అడవిలో నీతో...గేయం...కనకప్రసాద్ ....................20
13. Matrimonials ....................21
14. శిక్ష...కథ...పీసపాటి చంద్రశేఖర్ ....................23,25
15. పందెం...కథ...బొజ్జా సత్యనారాయణ ....................25,27
16. Odor...Essay....V.Vemuri ....................28,29
17. ఆరుద్ర సాహిత్యము...వ్యాసం...పార్వతి పొన్నలూరి ..... 31–34
18. Answers to 20 questions ....................39



**EDITORIAL COMMITEE:** Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.


*****************************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........
TFAS & TJ Committees.


## మామాట

ఈ నెల రెండు పెద్ద పండుగలు. దసరా, దీపావళి. దగ్గర నెలకొల్పిన దేవాలయాలతోనూ, యింట్లో పెట్టుకున్న బొమ్మలకొలువులతోనూ, యిరుగూ పొరుగూ రావడంతో సరదాగా గడిచింది చాలామందికి. రాను రానూ అమెరికా multicultural society గా రూపొందుతున్నది. పాఠశాలలలో కూడా multicultural education బోధించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇవేమీ మనకు క్రొత్తకాదు. ఇండియాలో భిన్న మతాలు, భిన్న భాషలు, భిన్న అలవాట్లు, భిన్న నడవడికలు కలిగివున్నా యింకా ఒకే రాజ్యాంగం క్రింద ఒకటిగాఉంది. ఈ మధ్యనే అందులో కూడా చీలికలు అక్కడక్కడా కనిపిస్తున్నాయి. ప్రపంచంలో చాలా ప్రదేశాలలో కూడా తమ తమ వారి స్వాభిమానం పెరిగి (ఉ॥ యూగోస్లావియా, రష్యా) విడిపోతున్నారు. ఈ పరిస్థితి అమెరికాలో సంభవించడం తక్కువ. దేశసంపద సమృద్ధిగా ఉండి, మనిషి జీవనానికి లోటు రానంతవరకు పరవాలేదు. ఐతే కాలక్రమేణా సంఘంలో 'తాము' వేరు అనే స్వాతిశయం యితరులకందులో స్థానంలేదు అనే ముసలం తలెత్తుతే ఆ సంఘం, ఆ దేశం నాశనం అవుతుంది. అయితే ఈ ముసలం ఆడించే కీలకమయిన ఒక జీవి ఎప్పుడూ ఉంటుంది. ఆ జీవి తన స్థానానికి ముప్పు కలుగకుండా విపరీతమైన వరాలు కోరుకుని తన స్థానం సుస్థిరం చేసుకోవడానికి ప్రయత్నిస్తుంది. ఆ జీవి తనతోపాటు 'యితరుల'కు కూడా చోటు కలిగించినంతవరకూ పరవాలేదు.

కానీ, యితరులను అణగద్రొక్కటానికి ప్రయత్నిస్తే, ప్రపంచంలోని 'మంచి' అంతా ఒకచోట చేరి, మూర్తీభవించి, ఆ 'వరాలలో' లోటును కనుగొని ఆ జీవిని నాశనం చేస్తుంది. దసరాలోనూ, దీపావళిలోనూ ఆ మూర్తులు చేసిన విజయాలనే కదా మనం పండుగలుగా చేసుకుంటున్నది.

దేశకాలపరిస్థితులు ఎల్లప్పుడూ ఒకటిగా ఉండవు. వాటికి తగినట్టు మనంకూడా మారిపోగలగాలి. అంటే క్రొత్తొక వింత పాతొక రోత అని పాతవాటినన్నింటిని తగలెట్టమని కాదు. వాటిలోని మంచిని, మన జీవితవిధానాలకు తగినవాటిని ఉంచుకుని మార్పుతెచ్చుకోమని. తుఫాను వచ్చి యిల్లును కూలగొట్టినప్పుడు, మళ్ళీ తుఫాను వచ్చినప్పుడు అది పడిపోకుండా తగిన మార్పులతో మళ్ళీ కట్టుకున్నట్టుగా జీవనంలో మార్పు అంటే అది. 'శ్రీనివాస్' గారు 12, 13 పేజీలలో దీన్నే మనకు యింకోవిధంగా చెపుతూ హెచ్చరిస్తున్నారు. మన మూలాల్ని గుర్తుపెట్టుకుంటూ, మన బాధ్యతల్ని విస్మరించకూడదు అనేది అందులోని సారాంశం.

మీరు కూడా మీ అభిప్రాయాలను తెలుపుతారుకదూ.

ఇట్లు,

తమ నేస్తం,

కిడాంబి రఘునాథ్

దీపావళి సరదా
చిత్రకారుడు:
మారేమండ శ్రీనివాసరావు
మచిలీపట్నం

**From The President:**

Dear Members/Guests:

I must start with an apology for not informing you the date of our Deepavali function in the September issue. I was not thinking of the calendar when I sent my note to Telugu Jyothi the day after my return from the India and the excitement. Anyway, by now you must have received the flyer. We are getting ready with the entertainment and the dinner planning. We hope to see you there. If you can, please volunteer your help at the program. This time, we have the event on a Sunday to avoid a conflict on Saturday. It will be at 2:00PM on October 25 with entertainment first followed by dinner.

At the Deepavali function, we will reserve a corner where the youth can discuss issues of interest to them while enjoying their dinner. Please call Kalpana, our Youth Activities Chairperson with any suggestions you may have.

Also, we encourage you to meet our new members and guests to make them feel comfortable. I heard that some new members were disappointed at our previous functions as they were lost in the crowd and the "older" members were too busy in their own world. True, this can happen in a 350 plus gathering! Sorry folks, we will try to improve on October 25.

At the recent TFAS Trustees' meeting, we agreed to a request from the TANA World Telugu Convention to provide our cooperation in organizing the event. it will be help July 1-5, 1992 in New York. You will be hearing more about it in the future. As you know, TFAS is an Associate Member of TANA.

As I mentioned earlier, please inform me your change of address promptly. This will save us money avoiding the return postage and assure you getting Telugu Jyothi without fail. The following members did not give their forwarding address. Please inform us if you know where they are: Rao V. Gollapudi, Vijaya Gopal Kotha, Katta, K.P. Naidu and Rallabandi Sankaram. Thanks!

Murty P. Bhavaraju
President-TFAS.

## ఉత్తరాలు

డాక్టరు రఘునాథ్‌గారికి,

ప్రతినెల వచ్చే జ్యోతిలో మీ 'ఎడిటోరియల్ కాలమ్' రానురాను చాలా బావుంటోంది. ప్రస్తుత మన సమాజంలో వస్తున్న మార్పుల్ని, మంచి-చెడ్డలను, కొత్త కొత్త ఆలోచనల్ని పాఠకులముందు చాలా చక్కగా ఉంచుతున్నారు. మీరు రాసినట్టు మన సంస్కృతిలో, పద్ధతుల్లో మనం గ్రహించవలసిన మంచి ఎంతో ఉంది. ఇంట్లో మనవారిని ప్రేమించడం, గౌరవించడం నేర్చుకున్నప్పుడే ఎదుటు వ్యక్తిని గౌరవించ-గలుగుతాం. అలాగే మనభాషలోని తియ్యదనాన్ని, మన సంస్కృతిలోని ఔన్నత్యాన్ని గుర్తించిననాడే ఇంకొక దేశపు ఆచారవ్యవహారాల్ని, అల-వాట్లను గౌరవించి అందులోని మంచిని తెలుసుకోగలుగుతాం. కాకపోతే మంచి, చెడు ప్రతివిషయంలో ఎక్కడైనా ఉంటాయి. ఏ దేశంలో అయినా ఏ పద్ధతుల్ని అయినా మంచిని, ప్రజలశ్రేయస్సుని దృష్టిలో పెట్టుకొని ఏర్పరచినవే. పరిస్థితులకనుగుణంగా ఆ పద్ధతుల్లో కొంత-మార్పు తీసుకరావడంలో తప్పులేదు. కానీ అసలు మంచేలేదు అని అనుకోవడం సమంజసం కాదు.

శ్యామలదేవి దశిక<br>North Brunswick, NJ

Dear Raghunath garu,

We eagerly look forward to receive our Telugu Jyothi every month. Your committment ot this tough and demanding project is very commendable. The least we could do is to send in our subscription without a notice from you. It is well every penny.

If you want to start a feature to teach our young telugu generation తెలుగు వ్రాయడం, చదవడం, please let me know. I would like to voluntter help in that area. Thanks for an excellent job. Regards.

Krishna Akella<br>Tucker, GA

డా॥ భావరాజుగారికి,

నమస్సులు.

మీరు దయతో పంపిన 'తెలుగు జ్యోతి' (జూలై) అందింది. చాలా సంతోషము. కృతజ్ఞుణ్ణి.

మీరు చేస్తున్న సాహిత్యసేవ శ్లాఘనీయం. తమ కృషి ఫలించాలనీ, 'తెలుగు జ్యోతి' వర్ధిల్లాలనీ ఆశిస్తూ,

విధేయుడు,<br>డా॥ఏల్చూరి విజయరాఘవరావు<br>Springfield, VA




పంచమ జార్జి చక్రవర్తి మహా పొదుపరి, పొడిమి మిత వ్యయం పాటిస్తాడు. ఆయన కుమారుడు వేల్సు రాకుమారుడు దుబారా ఖర్చురాయుడు. తండ్రికి ఇంకా కొంత సొమ్ము పంపమని జాబు వ్రాశాడు. "నీ పద్ధతులు మార్చుకో; వ్యాపార లక్షణాలు అలవర్చుకో"




మని తండ్రి కొడుక్కి వెంటనే జవాబు వ్రాశాడు. మర్నాటి పోస్టులో కుమారరత్నంగారి నుంచి జాబు వచ్చింది. "నాన్న గారూ, మీ సలహా పాటించాను. చక్రవర్తిగారి లెటర్ పాతిక పౌండ్లకు అమ్మేశాను!" అని.

TELUGU FINE ARTS SOCIETY proudly presents

ఆహ్వానం

# A GRAND DEEPAVALI PROGRAM

## ON SUNDAY, OCTOBER 25, 1992 AT 2:00 PM
## at NEW BRUNSWICK HIGH SCHOOL
## 1125 LIVINGSTON AVE, NEW BRUNSWICK, NJ

Donation: $8/member; $10/non-member; $5/child (below12)
Become a new Life Member and get FREE admission for the family!

TELUGU FINE ARTS SOCIETY

WELCOME AND INTRODUCTIONS
CULTURAL PROGRAM

Sushma Sreepada - dance నెమలికి నేర్పిన..
Shilpa Gadiraju - light songs
Priya Radhakrishna - dance జ్యోతి కలశ....
Jayanti,Jyothi Juluru - song
Prasanthi Avasarala - dance కొలువై ఉన్నాడే...
Salvi Chandranathan - group dance ఏమమ్మా గొబ్బెమ్మా.
.............and more.

"NOTHING BUT TRUTH" (Telugu Drama) written by ADIVISHNU
with our usual great cast of TFAS members and
directed by YARRAGUNTLA RAGHUNATHA RAO

5:30-6:30 PM - DEEPAVALI FEAST
కమ్మని తెలుగు వంటలు

YOUTH CORNER-Join the informal discussion of youth issues while enjoying the dinner (call Kalpana at 201/473-0798 for info.)

Introduce your family to TFAS. Send your FAMILY PHOTO with names to 1061 Vail Rd, Parsippany, NJ 07054 by october 20, 1992 for inclusion in Deepavali photo display.

Call Satya(201/427-4047), Sanyasiraju(908/985-05[illegible]), Srinivasa Rao(212/792-6210) to pre-register and save time at the gate!

DIRECTIONS: NJTP exit 9 to Rt 18N to Rt 1S; or GS Pkwy So. exit 130 to Rt 1S; or GS Pkwy No. to Rt 287N to Rt 1S; On Rt 1S, after the light at Rt 130, take exit for Rt 26N (Livingston Ave); after three lights, the school is on left. If coming on Rt 1N, after Cozzens Ln light in No. Brunswick, take exit for Rt 26N; after three lights, the school is on left. The parking is behind the school.

# హైదరాబాదు లేఖ – అక్టోబరు 1992

ఇటీవల అమెరికా తెలుగువారు హైదరాబాదులో ఎక్కువగా కనపడ్డారు. జూలై, ఆగష్టు నెలలలో పిల్లల చదువులకోసం, పెళ్ళిళ్ళకోసం, బంధుమిత్రులను చూడటంకోసం, 'తానా' సన్నాహాలకోసం– ఇలా రకరకాల కారణాలతో వీరు ఆంధ్రప్రదేశ్ వచ్చారు. సర్వశ్రీ చిట్టెంరాజు, చెరుకుపల్లి నెహ్రూ, నల్లమోతు సత్యనారాయణ, తాడేపల్లి వెంకటేశ్వరరావుగారు, మేకా వెంకటనారాయణగారలు, ఇలా కొంతమంది వచ్చారు. నెహ్రూగారు 1993 జూలై మహాసభలగూర్చి ప్రముఖులతో చర్చించారు. సావనీర్ రూపకల్పన గూర్చి స్థూలంగా వారు మాకూ వివరించారు. నల్లమోతు సత్యనారాయణగారూ సెప్టెంబరు 9వతేదీ హైదరాబాదు వచ్చారు. వివిధ సమావేశాలలో పాల్గొని తానా సభలగూర్చి వివరించారు. జమున, గుమ్మడి, రామానాయుడు, శాండిల్య, వంశీరామరాజు, ముదిగొండ శివప్రసాద్, ఆదివిష్ణు, మల్లెమాల వంటి ఎందరెందరినో కలిసి మహాసభలకు రూపురేఖలు దిద్దారు. వివరాలు వేరే వ్రాస్తాను. వంశీ ఇంటర్నేషనల్‌వారు మాటూరి గోపాలరావుగారికి కె.ఎల్.రావు మెమోరియల్ గోల్డ్‌మెడల్ ఇచ్చే ఉత్సవం ఒకటి పెద్దయెత్తున జరిపారు. అలాగే అక్కినేని జన్మదినం (సెప్టెంబరు 20) నాడు వారు నటించిన చలనచిత్రాలపై శాస్త్రీయవిశ్లేషణ చేస్తూ ఒక సెమినార్ నిర్వహించారు. వంశీ రామరాజుగారు ఈ కార్యక్రమాలకు సమర్థవంతంగా నేతృత్వం వహించారు. జర్మనీ దేశంలోని 'మ్యూజిక్ సార్కా' కార్యక్రమంలో పాల్గొని వచ్చిన కళాబృందానికి రవీంద్రభారతిలో అన్నమాచార్య ట్రస్టువారు సన్మాన కార్యక్రమం జరిపారు. పుట్టపర్తి సాయిబాబాగారు హైదరాబాదు వచ్చి ఆగష్టు 27వతేదీ నుండి మూడుదినాలు 'శివం' లో వున్నారు. నాలుగుకోట్ల ఖర్చుతో వారు నిర్మింపజేసిన అత్యాధునికమైన కళ్యాణమంటపాన్ని శ్రీనగర్‌కాలనీలో ప్రధానమంత్రి పి.వి.గారు 29వతేదీ ఆవిష్కరించారు. కృష్ణాపుష్కరస్నానాలు పెద్దయెత్తున ప్రారంభమైనాయి. విజయవాడ దీనికి ప్రధానకేంద్రం. మైసూరునుండి గణపతి సచ్చిదానందస్వామివారు హైదరాబాదు వేంచేసి హోమములు, ఆధ్యాత్మిక కార్యక్రమములు నిర్వహించారు. సంగీతంతో సర్వరోగనివారణ చేయవచ్చునని వీరి సందేశం. కెనడాలోని టొరాంటోనుండి మేనకా థక్కర్ బృందం వచ్చి హైదరాబాదు రవీంద్రభారతిలో 'సీతాస్వయంవరం' నృత్యనాటికను ఒడిస్సీ విధానంలో ప్రదర్శించి అలరించింది.

బీహారు రాష్ట్రంనుండి జార్‌బండ ప్రాంతం ప్రత్యేకరాష్ట్రంగా ఏర్పడాలని ఆందోళన చేస్తున్నది. ఆంధ్ర, కర్ణాటక ముఖ్యమంత్రులను మార్చాలని కాంగ్రెసులోనే ఆందోళన మొదలయింది. 'పృథ్వి' అనే పేరుగల క్షిపణిని ప్రయోగించి సాంకేతికరంగంలో భారత్ మళ్ళీ ముందడుగు వేసింది. ఐతే ఆర్థికంగా మన పరిస్థితి ఏమీబాగాలేదు. మనదేశం ప్రపంచంలో చేసిన అప్పుల విలువ రెండులక్షలపదివేలకోట్లు. 1947లో మనం స్వాతంత్ర్యం పొందిననాటికి 3200 కోట్లు మిగులు విదేశీమారకధనం వుండేది. నేడు ప్రతి భారతీయుని తలమీద ఆరువేలరూపాయల రుణం వుంది. రూపాయవిలువను లోగడ ప్రభుత్వం రెండుసార్లు తగ్గించింది. 1949లో ఒకసారి, 19 66లో ఒకసారి తగ్గించింది. ఇటీవల 1991 జూలై 1వతేదీన మళ్ళీ వెంటనే 3వతేదీన ఇలా రెండుసార్లు తగ్గించింది. ఈ తగ్గింపు వల్ల ఇరవైశాతం విలువపడిపోయింది. 198 2లో డాలరుమారకంరేటు తొమ్మిదిరూపాయలఅరవైఆరుపైసలు ఉండగా 1989లో పదహారురూపాయల తొంభైఆరుపైసలు అయింది. 1991లోని మార్పుతో డాలరువిలువ ఇరవైఅయిదురూపాయలు దాటింది. ఇది ఎగుమతులు పెంచి దిగుమతులు తగ్గించి విదేశాలనుండి మనదేశంలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు రూపొందించిన వ్యూహంగా చెపుతున్నారు. ఇంటర్‌నేషనల్ మానిటరీ ఫండ్‌రుణాల వడ్డీ చెల్లింపుల నిష్పత్తి 1980లో 8శాతంకాగా 1990లో అది ఇరవైఆరుశాతం అయింది. ఇటీవల ఐ. యం.ఎఫ్‌నుండి మనదేశం పెద్దమొత్తం రుణం తీసుకోవటం అందరికీ తెలిసిన విషయమే! నేడు డాలరువిలువ ఇంచుమించు ముప్ఫైరూపాయలు.

కళారంగానికి వస్తే గొల్లపూడి మారుతీరావుగారి కుమారుడు శ్రీనివాస్, ' ప్రేమపుస్తకం' అనే చిత్రం దర్శకత్వం వహిస్తూ విశాఖపట్నంలో కాలుజారి సముద్రంలోపడి కన్నుమూశారు. మాజీ కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణహెగ్డే సినిమాలలో నటించడం ఒకవిశేషం. జనతాదళ్ పార్టీ ముక్కలుచెక్కలయింది. తెలుగుదేశం చీలికవర్గం భూపతిరాజు విజయరామరాజు గ్రూపు కాంగ్రెసులో చేరడంలో పి.వి. ప్రభుత్వం మైనారిటీనుండి సింపుల్ మెజారిటీని సంపాదించుకోగలిగింది. ప్రముఖరచయిత్రి మల్లాది వసుంధర కన్నుమూసింది. అహోబిల (ఆదివణ్ శఠగోపయతివడగల్ సంప్రదాయ) మఠానికి చెందిన 44వ స్వామీజీ శ్రీ అళగయసింగర్ శ్రీరంగంలో వైకుంఠప్రాప్తి పొందారు. వారి వయస్సు 97 సంవత్సరాలు. సుప్రసిద్ధసంగీత విద్వాంసులు మల్లికార్జునహూన్సూర్ అస్తమించారు. బహుశా ఈ ఉత్తరం మీరు చదివేనాటికి కెనడా టొరాంటో సభలకు మంజుభార్గవి, శాండిల్య బృందం వచ్చి ఇచ్చిన సాంస్కృతిక కార్యక్రమాల వివరాలు అందేవుంటాయి. వచ్చేనెల కలుసుకుందాం. అందాకా సెలవు. ప్రేమతో...

– మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్ ఎం.ఏ.,పిహెచ్.డి.,– చారిత్రక నవలాచక్రవర్తి, –సెప్టెంబరు 18, 1992.

2-2-647/132B, Central Excise Colony, Hyderabad - 500 013, A.P. INDIA.

భావవీచిక *8*

## శ్రామిక గీతం

కలసి పాడుదాం శ్రామికగీతం
ప్రగతి బాటన చేయి చేయి కలిపి సాగుదాం
కర్మాగారపు దేవాలయాలకు
ధార్మికతో పూలబాటలు వేసి
కార్మిక శక్తి, దేశప్రగతికి మూల శక్తిని
గళం విప్పి ఎలుగెత్తి చాటుదాం
కార్మిక లోకాన శ్రామిక పతాకం ఎగురవేద్దాం.

–ధనికొండ వెంకటేశ్వరి
*Hyderabad, AP*

This page is donated by the Law Office of
**Elizabeth Anne Lamb**
277 Broadway, Suite 1308,
Corner of Chambers St. & Broadway
New York, NY
**Tel: (212) 385-0222,**
**Fax: (212) 766-0077**

## Independent Travel Services

**Prabha Maruvada**

1111 Independence Court
West Lawn, PA 19609
(215) 670-2668
Fax No: (215) 670-9115

## BURGdORff
REALTORS

**TRIVENI GURIKAR, CRS, GRI**
SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990
EVENINGS: (201) 335-0118

176 ROUTE 46 ■ DENVILLE, NJ 07834
(201) 625-9300 Fax: (201) 625-8255

## Rajeshwer Rao Kokkirala D.D.S.,

Cosmetic & General Dentistry

1418 Wythe Place
Bronx, NY 10452

(Near Grand Conc. & 171th Street)

**Tel: (212) 681-8901**
**Tel: Eve: (914) 268-4920**

## రచనకు మీ చందా పంపించారా?




వివరాలకు:
మురళి చందూరి
191 Fairfield Dr.
Claremont, CA 91711
(714) 625-5810

విడిప్రతి: 5 డాలర్లు సం చందా: 50 డాలర్లు

More people count on
Metropolitan in more ways,

Life* - Health*- Disability* - IRA's
Home - Auto - Umbrella - Annuities
Retirement & Tax deferred Investments
Mortgage protection - Education
Survivorship (Estate tax saver)
*** Group plans also available**

For professional and dependable services
call today

## Chetan Wattamwar
Off: (516) 775-8444 ext 33
(718) 347-0110 ext 33
Beeper: (718) 670-9273

GET MET. IT PAYS.
Metropolitan Life
AND AFFILIATED COMPANIES
Metropolitan Life Insurance Co. New York, NY
Metropolitan property & Casuality Co., Warwick, RI.

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, every month, Telugu Jyothi publishes 20 interesting questions and provides answers elsewhere in this issue. This month's subject is the Indian Railway System, one of the world's largest and complex transportation systems. Since many of you have at one time or another have taken a trip on the rail system, let's see how well you fare on these questions.....

1. In which year did the Indian Railway System begin operating?
2. What rail guage systems are used in India?
3. How many railway stations are there?
4. How many railway zones are there?
5. On average, how many people travel each day on how many trains?
6. Where are the coaches and locomotives manufactured?
7. What happens to the steam locomotives after they become old?
8. Which station has the highest elevation of all the stations?
9. Is the Indian Railway System the largest in the world?
10. Which station has the honor of having the "world's longest platform"?
11. What are some of the future technological plans for the rail system?
12. What conviences are specially provided for foreign travellers?
13. Do all trains run on all days?
14. Is it possible for foreigners to purchase Indrail passes in India?
15. Which is the fastest train in India?
16. Which ares in India are still not easily accessible by rail?
17. Name the Indian states serviced by the Narrow Guage System.
18. Which was the first electric train in India?
19. Where is the Railway Staff college located?
20. Where is the "Indian Railway Institute of Signal Engineering"?

ANSWERS ON PAGE 39


INVESTMENT SERVICES

DISCOUNT COMMISSIONS ON STOCKS AND BONDS



VAIKUNTA MURTY GULIVINDALA
VICE PRESIDENT
WESTMINSTER SECURITIES CORPORATION
MEMBER
NEW YORK STOCK EXCHANGE, INC. & SIPC
19 Rector Street 11th floor
New York, NY 10006
1(800) 553-6428
1(212) 480-2503
Fax: (212) 480-2549

SERVICES INCLUDE:

* Stocks and Bonds
* Bonds for Children
* Mutual Funds
* Treasuries and Tax Exempt Bonds
* IRA and Pension Plans
* Portfolio Management

* Accounts insured up to 10 million dollars.
* Commissions less than Schwab and Fidelity.
* The growth of your money is our primary interest.

* Clearing agent: Pershing/DLJ Securities

# The Fastest Way For Your Savings To Grow...

# STATE BANK OF INDIA

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non-Resident (FCNR) or Non-Resident External (NRE Rupee) accounts.

## Multi-Currency option

FCNR deposits are available in a choice of 4 currencies - US Dollars, British Pounds, Deutsche Marks and Japanese Yen.

## Foreign Currency (Ordinary Non-Repatriable) Deposit Scheme

5-year dollar denominated FCNR deposits repayable in non-repatriable rupees are available with attractive features such as high interest rate and the facility of gifting.

## Fast, efficient service

You are a valued customber at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## Branches where you need them

When you bank with India, it is not good enough to have branches only in Calcutta, Bombay, Delhi and Madras. Your choice is not restricted to these 4 centers. You can choose from a wide choice of branches where you can open accounts.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; Low service charges for various services
* FCNR and NRE deposits are fully repatriable in dollars

CALL TOLL-FREE 1-800-227-4309
(for deposit schemes)

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57th St.) New York, NY 10022
1-800-227-4309/1-212-735-9600
42-08 Main Street, Flushing, NY 11355 - 1-718-445-3900
**CHICAGO:** 19 South LaSalle Street, Suite 200, Chicago, IL 60603 • 1-800-621-1299/1-312-621-1200
**WASHINGTON:** 2001 Pennsylvania Avenue, Suite 625, Washington DC 20006 • 1-202-223-5579
**(CALIFORNIA SUBSIDIARY)**
**LOS ANGELES:** 707 Wilshire Blvd., 19th Floor, Suite 1995, Los Angeles, CA 90017 • 1-213-623-7250
**ARTESIA:** 17127 Pioneer Boulevard, Suite A, Artesia, CA 90701 • 1-213-865-5009

# YOUTH PAGE

Sailaja Sastry, a fellow Indian-American such as myself, wrote an article which appeared in the May 1992 issue of Telugu Jyothi on the youth page. In reponse, I would first like to congratulate her for identifying reasons for cultural differences rather than blaming them on "those Americans" and our parents. I too have faced similar problems. I am using this youth page as an opportunity to share, relate and find some answers, as well.

I had always had a cultural identity prolem: I never wanted to admit that I was Indian. You would do the same thing too if in your own hometown, everywhere you went someone yelled an ethnic slur at you. I had the opposite problem from Sailaja's, "lack of an accessible community". There were just too many Indians in my school and town for me and my community to handle. It is a well known sociological phenomenon, that when a new ethnic group makes its way into a society, one already present group moves from the bottom of the social ladder, to the next higher rung, to make way for this new group. Thus, when I saw another Indian, I literally ran away because of the social stigmas I might have attached to my associations.

My father had not realized the extent of the racial problem in good ol' Parsippany, NJ. Dad took a bus to work everyday and worked ont he fourteenth floor of an air-conditioned high rise with several other post-graduate engineers. The negativities did not permeate his workplace, but occurred outside, in the schools, where I would see the white children fight and call each other "Hindu" as the equivalent to "loser" or other more creative insults. I flinched whenever someone, in all seriousness, asked me what my religion was, because the name of my religion has been changed to a swear word.

On the first day fo freshman orientation at college, another Indian-American student came up to me and asked in her natural American accent, "So what part of India are you from?" I almost froze in my tracks! How could another Indian-American even want to talk to me let alone admit the fact that we held something in common like our heritage? This woman became one of my best friends and taught me to be prideful rather than ashamed about being Indian. I could finally say the word "Hindu" without my stomach churning.

My sophomore year, I dove head first into my prideful heritage and moved onto an alterantive housing unit called International House. Being the largest group of International students on the campus, North Indians populated the majority of the house. All I heard all day, was how Rajita was not really an Indian. yet, when it was time to 'South India bash', I was fair game. Until I moved out, I had not realized what a mess I had gotten myself into. At home I had Americans tell me to go back to India and Indians at school tell me that I would never really be an Indian. Ironically, I am a registered voter and ever considered joining a branch of the American armed forces at one time. As for my Indian classmates, they are all proud to tell me taht they cannot speak a work of their mother tongues and speak only in English to their families at home and own more modern American conveniences than I do. So who's bluffing whom?

Anyway, I honestly do not really care what others think Rajita is or is not. I am happy that I finally can be comfortable with who I am. When people aske me what I consider myself, I say that I am Indian-American because, frankly, I really am not all American or all Indian. I am just part of a unique group who honestly is in the best position. I can choose the best of American and Indian culture that I want. Who could ask for anything better?

-Rajita Bhavaraju
Lancaster, PA



# అమెరికాలో – మన Identity, బాధ్యతలు

శ్రీనివాస్, 'Rockland'

నేను కలం పట్టడం మానేసి చాలాకాలమైంది, నిజానికి 1983 నుండి. కారణం న్యూయార్కు తెలుగువాళ్ళు విడిపోవడం, నాకేమో వున్నదున్నట్లు మాట్లాడ్డం, వ్రాయడం అలవాటు కనుక! అనవసరంగా ఏదీ వ్రాయడం కానీ, ఏ సంస్థల functionsకి పిలవందే వెళ్ళడం మానేశాను. కానీ ఈ మధ్య అమెరికా తెలుగువాళ్ళే (TANA) విడిపోయారు. నిజం కారణం ఎవరికి తెలుసు! నేను మాత్రం కాదు. ఈ దేశంలో 50 వేలపైగా తెలుగు జనాభా వున్నారు. ఒక్క మా వూళ్ళోనే 15వేల పైగా. కనుక రెండు, మూడు సంస్థలు వుండడంలో వచ్చిన నష్టమేమీలేదు! అదీకాక నల్గురు ఓ common interest వున్నవాళ్ళు ఓ చోట చేరినట్లు, పదిమంది ఆడవాళ్ళు ఓ పంచన చేరి నగలు–చీరల గురించి మాట్లాడినట్లు, డాక్టర్లు, సైంటిస్టులు, రాష్ట్రవాసులు సంస్థలు పెట్టుకున్నట్లు–కొందరు individuals వాళ్ళ వూరివాళ్ళు, కులంవాళ్ళు కలియడంకోసం సంఘాలు ఏర్పాటు చేసుకోవడంలో తప్పేమీలేదు! ఇది human nature. అమెరికాలో మనహక్కు. ఇలా ప్రజల్ని వుద్ధరిస్తామని ముందుకు వచ్చేది ఎంతమంది ఈ రోజుల్లో! వాళ్ళకు మన heartfelt thanks. కానీ కొందరు friendsని మొహమాటపెట్టి, మరి కొందర్ని బెదిరించి donations బలవంతంగా collect చేసి – వాళ్ళ personal egoల కోసం, stage ఎక్కడం కోసం, తెలుగునాడు నుంచి తమ మిత్ర–బృందాల్ని రప్పించుకోవడం కోసం – వాళ్ళచే శాలువలు కప్పించుకోవడం కోసం మాత్రమే అయితే, ఏమీ సబబుకాదు! 'కోరికలే గుర్రాలయితే' అని మనం guinea pigs!

మన identity కోసం తానా పతాకం కింద ఇప్పటకి 'ఎనిమిది' మహాసభలు చేసుకున్నాం. పెళ్ళివారిలా, వియ్యాలవారి 'విందుల్లా' (రెండు పూటలా) ముచ్చటగా మన పిల్లల–పెద్దల ఆటపాటలతో – AP cine artistsల ప్రోగ్రామ్‌లతో రెండు రోజులు మనం జరుపుకున్న ఉత్సవాలు చాలా బాగున్నాయి! కానీ వీటినుంచి మనం 'ఉద్ధరించి' నదేమిటి? Nothing! ఈ మహాసభలు ఏమి సాధించాయి? మొదటి రెండు సభలు సరదాగా నల్గురం ఓ పంచన చేరడానికి, తగు వ్యయంతో (డా‌॥ 8000, డా॥ 12000) we belong to TANA అన్న impressionలు కల్పించినా, మూడవ సభనుంచి ఇవన్నీ high budget (డా॥ 56,000; 40,000; 80,000; 110,000; 150,000; 250,000,may be next time 1 million) personal ego - competetions అయి కూర్చున్నాయి. ఇంత డబ్బు ఖర్చుపెట్టి ఎవరనుద్ధరించాం! ఒక్క తెల్లవాళ్ళ auditoriumsను, వాళ్ళ food caterersనూ (వుడికీ వుడకని అన్నం తిని) business వాళ్ళను. తెలుగు వాళ్ళకు కాని, TANA అభివృద్ధికిగాని అందులో ఓ పైసా ఖర్చు పెట్టామా! పైపెచ్చు ఇంత డబ్బూ ఖర్చు పెట్టీ రెండయి కూర్చున్నాం. ఈ 'కులమత' ఈర్ష్యలు, personalitiesలు మనతోటి పోతాయి. దానికింత ఘర్షణ, మరో సంస్థ అనవసరం. ఇకముందు ఇలాంటి 'మేలా'లు specific objectivesతో 'cause & result' orientedగా వుండాలి. We have the responsibility to answer these questions and what we achieved? ఈ డబ్బులో కొంత భాగంలో TANAకు ఓ 'పంచ'కట్టామా? పిల్లల socializingకు ఓ recreation room ఏర్పాటు చేశామా? పోనీ తెలుగునాడులో ఓ విలేజీకి ఏమైనా ఇచ్చామా? ఓ నాల్గు scholarships తెలుగు పిల్లలకు arrange చేశామా! చివరికి తానా పత్రిక నడుపడాన్కి డబ్బేలాగ అన్న స్థితికి రావడంతప్ప.

ముమ్ముందు మన మహాసభలు మన తెలుగువారు చేసిన, చేస్తున్న మంచి పనుల్ని, గొప్పతనాన్ని గుర్తించి, చాటించి, వారిని గౌరవించాలే కాని, తమ politics తో నల్గురు ministersని stage ఎక్కించడంకన్నా – ప్రస్తుతం తెలుగునాటికి కీర్తి తెస్తున్న అసలు కళా 'కారిణి – కారుడు', కవితలు, ఆట–పాటలలో ఆరితేరిన వారిని (ఇంటా–బయటా) ఆహ్వానించి ఆదరించాలేకానీ, శ్రీ NR నందిగారు వ్రాసినట్లు ఈ phony నాయకులు – తెలుగు సంస్కృతికి – కళాభిరుచులు 'ఏరికోరి' తెచ్చుకున్న (స్టేజి కోసం) అనామకులని ఆహ్వానంచి, ఆదరించడం అమెరికా ఆంధ్రుల–నవమానించినట్లే! (You are simply taking us for a ride, wise guys!) మరి మనం ఇప్పుడేం చేయాలి? అవును, మన బాధ్య–తలు చాలా వున్నాయి. మనం ఉద్ధరించగల పనులు కొన్ని For youth వాళ్ళ బాగోగులు చెప్పకోడాన్కి, socialize అవడాన్కి youth centers/places ప్రతివూళ్ళో కల్పించడం, summer work/research traineeships ఏర్పాటు చెయ్యడం, youth competetions between various centers in cultural/ sports/debates arrange చెయ్యడం, మొదట అమెరికా, తరువాత ఇండియా– ప్రపంచం అంతా మన youth cultural troop programs sponsor చెయ్యడం, ఇల్లాంటివి ఎన్నో చెయ్యవచ్చు. For adults: మనమంతా ప్రయోజకులమే. ఇన్నేళ్ళు ఆ దేశంలో వున్న తరువాత, మనం పుట్టుకతో వచ్చిన 'personal egos, arrogance, అసూయలు' వదులుకుని, బెంగాలీ, తమిళుల్లా మనంకూడా 'కలిసి మెలిసి' మనదని చెప్పకోవడం నేర్చుకోవాలి. (మనం బంగిన పల్లి mangoను 'బేనిషా'గా మార్చిన మనం!) మన expertise తో మన మధ్య తెలుగు institutionsతో collaborative arrangements చేసుకోవచ్చు. తెలుగువాళ్ళని పొగుడుకోవడంలో తప్పేమీ లేదు (మనకు దేవుడు ఆ బుద్ధి ఇవ్వలేదన్నాడో పెద్దమనిషి). ఇంకో సంగతి, రేపు retire అయి 21వ సెంచరీలో మన గతి, పొట్లు ఏమిటి? ఇండియా వెళ్ళి వుండగలమా? అక్కడా రోజులు, మనుష్యులూ మారిపోయారు! మన డబ్బు, materials - man power కొనుక్కోగలదు గాని, మన పిల్లలు, వాళ్ళ affection, మన healthను కుదర్చ లేదు. మరి ఇక్కడ పిల్లల 'ఇంట్లో' వుండడం అన్నది, రాత్రి కలల్లో కూడా నిజంకాదు. కనుక రేపు మరో 'wise guy' తెలుగు సంఘం for retired persons (TARP)స్థాపించి మన donations అడిగి మనల్నందర్నీ ఇరుకులో పెట్టేముందు, దీన్ని గురించి openగా చర్చించుకోవడం ఎంతయినా సబబు. ప్రతి పదిమంది compatible తెలుగులు ఓ condocomplexలు తమ పిల్లలకు దగ్గరగా ఏర్పరుచుకోడం, వాటిని publicize చెయ్యడం 21 వ centuryలో మనకు ఎంతయినా మనశ్శాంతినిస్తాయి. చివరికి మన women గురించి. వాళ్ళ identity ముఖ్యంగా 21వ సెంచరీలో. ఏదో చుట్టాల్లా, modern amenitiesతో మా ఆయనతో సరదాగా వచ్చాం అనే రోజులు పోయాయి. మా ఆయన TANA/TFAS/Templeలోనో పెద్ద, busy - మేం వాళ్ళకు వంటలు చేసి, ఇంట్లో ఒంటరిగా (అన్న–పూర్ణల్లా, సతీ సావిత్రుల్లా ఎవార్డులివ్వండి) వుంటాం అన్న రోజులూ పోయాయి. చివరకి నగలమీదా, చీరలమీదా కాళ్ళూ – చేతులూ ఆడక (50 పడి దాటి) మోజుకూడా పోవచ్చు. కాని నిజం మాత్రం! – మీ పిల్లలు 21వ శతాబ్దం రాకుండానే వాళ్ళగొడవల్లో వాళ్లే వుంటారు. మీరు 'ఒంటరిగా' బ్రతుకవల్సిన రోజులు ముందున్నాయి. తమ భవిష్యత్ కోసం, financial management/wills బహిరంగంగా మాట్లాడుకోవడం ఎంతయినా అవసరం. ఇక మన పెద్దవాళ్ళగురించి. ఆంధ్ర నుంచి మన parentsను గొప్పగా ఇక్కడకు పిల్చి, మొదటి పది రోజులూ అరచేతిలో 'మోక్షం' చూపించి – మిగతా నాల్గు నెలలూ – మీదారి మీరు చూసు–కోండి, లేదా తెలుగు వీడియో మొహంవాచినంత వరకూ చూడండి ఇని వాళ్ళకు loneliness, 'ఎందుకు పంపావురా భగవంతుడా ఇక్కడకు' (ఈ మధ్య వచ్చిన కళాకారులు, సినిమాల వాళ్ళు కూడా) అని పది సార్లు అనుకోకుండా – ప్రతి వూళ్ళో మా once a fortnight వాళ్ళ కాలక్షేపం

కోసం get togetherలు ఏర్పాట్లు చెయ్యడం మన ధర్మం, least we can do for them. Finally 21వ సెంచరీలో మన బాధ్యతలేమిటి? 10వేల మైళ్ళ దూరంలో వున్న తెలుగు వాళ్ళందరూ ఒక్క అమెరికాలోనే కాదు, ప్రపంచ తెలుగులందర్నీ ఒకటిగా చెయ్యడం కోసం, ముందు TANAకు ఓ Board of Trustees (continuity, పోట్లాట్లు తీర్చడాన్కి)world coordination bodyను initiate చెయ్యడం, తండోప తండాలుగా వస్తున్న తెలుగు students (వాళ్ళతో మన ABCDలు కల్వడం కష్టం కనుక)కు ఓ మార్గం (if they got stuck, ఈ మధ్య ఓ తెలుగువారు హైదరాబాద్ నించి మా అబ్బాయికో వుద్యోగం వోయించండని వ్రాశారు) directions చూపడం, ఇలాంటి పథకాల గురింతి ఈలోచించడం ఎంతో అవసరం! అది మన కర్తవ్యం! ఇదంతా ఎందుకు వ్రాశానంటే 'Realities of Life' కనుక. మీరందరూ చదవడాన్కి, ఆలోచించడాన్కి, తిట్టడాన్కి ఆహారం కనుక! వచ్చే నెలలో నల్గురికీ పనికొచ్చే మరో సమస్య మీద 'పిచ్చా-పాటీ' మాట్లాడుకుందాం. సరేనా నమస్తే!

(ఇందులో వ్యక్తపరచిన అభిప్రాయాలు సంపూర్ణంగా రచయితవి.సం॥)

## AN APPEAL

Sri Gurujala Vijaya Rama Rao (Vijji) S/O of Sri G. Appa Rao, 27 yrs and unemployed, suffering from renal failure and undergoing Haemo Dialysis, requires a Kidney Transplant to save his life. The Nizam's Institute of Medical Sciences estimated about $s, 1,34,000 ($4,700) as the expenses for the operation and post-medical care. Mr. G. Appa Rao cannot afford this expense from his meager resources. He is requesting philanthropists for liberal donations to save his son's life.

The donations could be sent to the SAVINGS ACCOUNT # 21503, ANDHRA BANK, NIMS BRANCH, HYDERABAD - 500 482, AP.

Mr. G. Apparao, C/O Mr. M.S. Murthy, Plot No. 32, G.K. Nagar, ECIL Post, Hyderabad - 500 762, A.P. India.

(This information is provided by Mr. Mocherla Krishna Rao Gillette, NJ 07933. Your contributions will be appreciated.)

మిమ్మల్ని బాగా పరీక్ష చేశాను. మీరేమీ దిగులు పడకండి. ఈ జబ్బు వంశపారంపర్యంగా సంక్రమించినది - అన్నాడు డాక్టరుగారు సుదర్శనంతో.

'చల్లటిమాట చెప్పారు. మీ బిల్లు మా తాతగారికి పంపించండి-'

ఓ మంత్రిగారు వేదికమీద ఈవిధంగా ఉపన్యసిస్తున్నారు:

'నేడు దేశంలో నిరుద్యోగుల సంఖ్య ఎక్కువగా ఉన్నందు వలన, ఆ నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు వచ్చేంతవరకు, దేశంలోని అన్ని విద్యానంస్థలని మూసి వేస్తున్నామని చెప్పడానికి సంతోషిస్తున్నాను.'


JYOTHI SILKS & JEWELS
19 RUTGERS LANE
PARSIPPANY, NJ 07054
201-882-2829 FAX 201-575-4482

*IMPORTERS AND DIRECT MARKETER OF PURE KANCHIVARAM SILK SAREES, FINE CREPE SILK SAREES, SHALWAR KHAMEEZ, JADES & RICE PEARLS, 22K GOLD JEWELRY.*

ANNOUNCES
DEEPAVALI SALE OF SILK SAREES & JEWELRY

SHOW SPECIAL
BUY THREE SILK SAREES GET ONE SILK SAREE FREE *
*(EQUAL OR LESS VALUE)

VISIT OUR EXHIBITION CUM SALE AT ANY ONE OF THE FOLLOWING VENUES.

OCTOBER 9TH & 10TH, 92 — 11.00 AM TO 7.00 PM — HOLIDAY INN, 707 ROUTE 46 EAST, PARSIPPANY, NJ 07054 TEL: 201-263-2000

OCTOBER 11TH, 92 — 11.00 AM TO 7.00 PM — RAMADA INN, 3 RARITAN CENTER, EDISON, NJ 08837 TEL: 908-494-2000

OCTOBER 17TH, 92 — 11.00 AM TO 7.00 PM — HOLIDAY INN, 175 HUTCHINSON AVE, COLUMBUS, OH 43235 TEL: 614-885-3334

OCTOBER 18TH, 92 — 11.00 AM TO 7.00 PM — HOLIDAY INN, 2301 WAGONER FORD RD, DAYTON, OH 45414 TEL: 513-278-4871

COME EARLY FOR BETTER SELECTION




**• 22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
**• CHAINS, COINS etc.**
**• PEARLS • CORAL**
**• JADE • GARNET**
**• CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

## Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue (908) 396-4860 25 Mechanic Street
Edison, NJ 08820 (908) 530-9312 Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

# ఇందిర

(గత సంచిక తరువాయి - ముగింపు)

-యర్రగుంట్ల రఘునాథరావు, Edison, NJ

అయితే నేనింత పెద్దవాణ్ణి అయేనన్న సంగతి ఇందిరకు ఇంత వరకు తెలిసిరాలేదు. హఠాత్తుగా ఓనాటి మధ్యాహ్నం ఆమె ఈ పరమ సత్యాన్ని గుర్తించింది. అదెలా సంభవించిందంటే— భోజనం చెయ్యగానే నాకు సిగరెట్టు తాగడం అలవాటు. అందుచేత భోజనం కాగానే, నేను ఇందిర ఇంటికి పోయి డాబామీద ఆమె గదిలో కాల్చుకునే వాణ్ణి. ఆ సమయంలో ఇందిర కాలేజీలోనే ఉండేది. నాకు సైకిలుంది కాబట్టి మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వచ్చేసే వాణ్ణి. ఆమె కారియర్‌లో కాలేజీలోనే భోజనం చేసేది. ఆనాడెందుచేతో ఆమె మధ్యాహ్నం ఇంటికి వచ్చేసింది. ఈ సంగతి నాకు తెలియదు. హఠాత్తుగా ఆమె గదిలో ప్రవేశించే సరికి వాళ్ళ యింటి పనిమనిషి చీరకొంగు పట్టుకొని నావైపు లాగుతున్నాను.

ఇందిరను చూడగానే కొంగు వదిలేశాను. పనిమనిషి కంగారుగా కిందికి దిగిపోయింది. ఇందిర కళ్ళు ఎరుపెక్కాయి. దగ్గరలో ఉన్న పూల కుండీ ఎత్తింది నామీద విసరడానికి. కోపంచేత ఆమె నోటంట మాట రావడం లేదు. ఆఖరికి "మా ఇంట్లో చెబుతానుండు" అని వెను దిరిగింది.

పరుగెత్తి వెళ్ళి ఆమె చెయ్యి పట్టుకున్నాను. "ఇందూ! ఇందూ." అన్నాను.

"ఛీ! నీకు సిగ్గులేదూ? నీ అంతస్తెంత? దాని అంతస్తెంత? తొందర ముదిరి ఊసరవెల్లి అయిందట. నాకు నీముఖం చూపించకు. ఇక్కడి నుంచి పో!" అంది.

ఇందిరచెప్పిందీనిజమే. దాని అంతస్తెంత, నాఅంతస్తెంత? ఈమారు నాఅంతస్తుకు తగిన అమ్మాయిని ఎంచుకున్నాను ఆమె మాకాలేజీ ప్రిన్సిపాల్ కూతురు వనజ. క్లాసులో ఆమె వెనకాల కూర్చుని ఆమె జడ లాగే వాణ్ణి. ఆమె జడా, పక్కన కూర్చున్న అమ్మాయి జడా కలిపి ముడి పెట్టే వాణ్ణి. ఆమె సినీమాకు వెళ్ళితే సినిమాకు, బజారుకు వెళ్ళితే బజారుకు, ఇలా ఆమెకు పహరా ఇస్తుండే వాణ్ణి. ఆమె వెనక్కు తిరిగి తిడితే ఆ మాటలు అమృతపు తుంపర్లలా తగిలేవి నాచెవులకు. చివరకు మాంచి ఘాటైన ప్రేమ లేఖలు ఓ అరడజను ఒకదానికర్వాత ఒకటి అంటజేశాను ఆమెకు. ఒకదానికీ జవాబు రాలేదు.

ఒకనాడు ఇందిర వాళ్ళింటికి రమ్మంది నన్ను. తన గదిలోకి తీసుకువెళ్ళింది. ఆ ఆరు ప్రేమ లేఖలూ నా ముఖాన కొట్టింది. "మీవిశ్వనాథాన్ని కొంచెం ఒళ్ళు దగ్గర పెట్టుకోమను అని నాతో చెప్పింది వనజ. మళ్ళీ ఇలాంటి కోతిచేష్టలు చేస్తే వాళ్ళ నాన్నతో చెబుతానంది. తెలుసా!" అంది. నాస్నేహితుడు రంగారావుతో ఈసంగతి చెప్పాను.

"నువ్వు ఉత్త చవటవోయ్. ఈఊళ్ళో నీకున్న అందం, పర్సనాలిటీ ఎవరికున్నాయ్ చెప్పు! అటువంటప్పుడు ముఖాముఖిగా వ్యవహారం తేల్చుకోలేక ఈ ఉత్తరాలూ, పత్రాలుతో నీకేం పనోయ్? ఇన్ని వేషాలు వేస్తోందా? సమయం చూసి ఒంటరిగా ఉన్నప్పుడు వెళ్ళి చెయ్యి పట్టుకో. దారిలోకి రాకపోతే నన్ను రంగారావు అని పిలవకు" అన్నాడు.

వాడన్నదీ నిజమే. విన్నరాత్రే మా పొరుగింటి కల్యాణి వాళ్ళ పెరట్లో నాఒళ్లో పడుకొని నాజుత్తులోకి తనచేతి వేళ్ళుపోనిస్తూ "నువ్వు సినిమా యాక్టరులా ఉంటావు విస్సూ! మనిద్దరం కలిసి మద్రాసు పోదామా!" అంది నా అందమైన కళ్ళలోకి చూస్తూ. కళ్యాణి కూడా వనజలాగే మొదట్లో బెట్టుచేసింది. చివరకు నేను ధైర్యంచేసి ఒకనాటి సాయంత్రం ఆమెజడ పట్టుకొని లాగగానే నన్నుచూసి నవ్వింది. మరోనాటి మధ్యాహ్నం రికార్డు పుస్తకం తీసుకుని వనజ ఒంటరిగా లాబోరేటరీ వైపువెళ్ళుతూంటే చూసి ఆమెను వెంబడించాను. లేబరేటరీలో ఎవ్వరూ లేరు. దగ్గరగా వెళ్ళి ఆమె చెయ్యి పట్టుకొన్నాను. ఆమె పెద్ద పొలికేక పెట్టింది. కాలేజీ అంతా విరగబడి వస్తున్నట్టు అరవడం మొదలెట్టింది. నలుగురూ నన్నుపట్టుకుని ప్రిన్సిపాల్ దగ్గరికి తీసుకువెళ్ళారు. ఆయన నన్ను కాలేజీనుంచి డిస్మిస్ చేశారు. ఆరాత్రే నేనునగ ఒకటి తీసుకుని మద్రాసు పారిపోయాను.

★ ★ ★ ★ ★

జేబులో సిగరెట్లు అయిపోయాయి. కడుపు చల్లగా ఉంది. కిటికీ తలుపెత్తి బయటికి చూశాను. వాన వెలిసిపోయింది నాబెర్తు మీదనుంచి లేచి తలుపుతీసి ప్లాటుఫారంమీదికి దిగాను. టీ దుకాణం దగ్గర రమణమూర్తి కనుపించాడు. ఇద్దరం రెండు కప్పులు టీ త్రాగాం. నేనో పాకెట్టు సిగరెట్లు కొన్నాను.

"రమణమూర్తి, నాకేం తోచడం లేదోయ్. మన ఆంజనేయులే గద బెర్తుమీద ఉన్నాడు? నా కంపార్టుమెంటులోకి రావోయ్. ఫరవాలేదు" అన్నాను, రమణమూర్తి తన కంపార్టుమెంటులోకి వెళ్ళి ఎవరికో తన సామాను ఒప్పజెప్పి నావెంట వచ్చాడు. ఇద్దరం మఠం వేసుకుని ఒకరికెదురుగా ఒకరం కూర్చున్నాం. కిటికీలోంచి చల్లని గాలి మమ్మల్ని గిలిగింతలు పెడుతున్నది.

"ఒక్కడివీ కూర్చొని ఏమిటిచేసేవ్ ఇంతవరకూ?" అన్నాడు నవ్వుతూ.

"నువ్వో?" అన్నాను.

"నమ్ముతావో, నమ్మవో, నీకు పెళ్ళిమాటలు ఆడుతున్నాను. నాసామాను ఒప్పజెప్పేనే—ఆయన కూతుర్ని, అన్నాడు.

నేను నవ్వుతూ "నీశ్రమంతా వృథా అయి పోయిందోయ్. మరో వారం రోజుల్లోగా పెళ్ళి అవబోతోంది" అన్నాను.

"నిజంగానా?" అన్నాడు.

"నిజంగానే"

"మరయితే నాకింతవరకూ చెప్పలేదేం?"

"చెప్పడానికి నువ్వు నాకు అవకాశమిస్తేగా? మరందుకే నిన్నిక్కడికి రమ్మన్నాను"

"మరి నాకింతవరకూ శుభలేఖ ఎందుకు పంపించలేదు?"

శ్రీ యర్రగుంట్ల రఘునాథరావుగారు యిరవై ఏళ్ళ పైనుంచి న్యూయార్కు ప్రాంతంలో నివసిస్తున్నారు. ఈ మధ్యనే ఉద్యోగవిరమణ గావించి, ఈ సంవత్సరం ఆఖరులో భారతదేశం వెళ్ళి విశాఖపట్టణంలో తమ మకాం పెట్టాలనే ప్రయత్నంలో ఉన్నారు. వారు, వారి శ్రీమతి రమణమ్మ, పిల్లలు యామిని, శ్రీలత, విజయంతలతో కలిసి మన సమితి కార్యక్రమాలు పెక్కింటిలో పాల్గొన్నారు. ఎన్నో నాటికలకు దర్శకత్వం వహిస్తూ, నటించారు కూడా. వారు రచయితలు. నాటికలు, కథలు రచించారు. సమకాలీన సామాన్య సామాజిక సమస్యలు, స్వభావాలు వారి కథలలో చోటుచేసుకుంటాయి. పై కథలో కూడా నైతిక విలువలను నిరూపించేదే! వారికీ, వారి కుటుంబానికి భవిష్యత్తులో అంతా మంచే సమకూరాలని తె.క.స. కోరుతున్నది.

"ఇవాళే పోస్టు చేసేనోయ్ మొద్దూ. రేపో ఎల్లుండో నీకు అందు తుంది." అబద్ధం ఆడక తప్పలేదు.

"దీనికి ఇందిర సలహా తీసుకున్నావా?" అన్నాడు.

"వీలులేక పోయిందోయ్ అంతా తొందర గానే నేను అనుకోకుండా ఏర్పటయింది. ఈ విషయం అంతా బోధపరుస్తూ ఇందిరకో ఉత్తరం రాసేనులే, శుభలేఖతోబాటు ఇందు నన్ను తప్ప కుండా క్షమిస్తుదిం"

"ఇందు నన్ను తప్పకుండా క్షమిస్తుందని ఈనాడు ధైర్యంగా అంటున్నావు గాని, నువ్వు మద్రాసు పారిపోయేవే — అన్నాడు కాలేజీలో ఇందిరని నువ్వు చూసి ఉంటే ఈ మాట అనకపోయి ఉందువు."

"ఏం, అలా అంటున్నావు?"

"నేనావిడ దగ్గరికి వెళ్ళాను. ఏమండీ, మీ విస్సు మెడ్రాస్ పారిపోయాడని ఊర్లో పుకారుగా ఉంది. ఎంతవరకు నిజం, అని అడిగేను. ఆ దరిద్రుడి సంగతి నా దగ్గర ఎత్తకండి. వాడికీ, నాకూ మధ్య సంబంధము ఏనాడో తెగిపోయింది — అంది కోపంగా. ఇంకో తమాషా ఏమిటో తెలుసా? ఆవిడకీ నాకూ స్నేహం ఆనాటినుంచే ప్రారంభమయింది. ఇదివరకు ఏదో మాటా మాటా అనుకునే వాళ్ళంగాని అట్టే చనువు మా ఇద్దరిమధ్యా ఉండేది కాదు. దానికి కారణం బహుశా నువ్వేనేమో, ఎందుచేతంటే మేము ఏ విషయం మాట్లాడుకున్నా ఆ మధ్యలో నీ చర్చ తప్పకుండా వస్తూండేది."

"మరి నువ్వు ఇందిరని ఎందుకు పెళ్ళి చేసు కోలేదు."

తనకింద ఎవరో బాంబు పెట్టినట్టు ఎగిరేడు రమణమూర్తి.

"ఆ! ఏమన్నావ్?" అన్నాడు.

"ఇందిరనీ, నువ్వు ఎందుకు పెళ్ళి చేసుకో లేదూ అని?"

"అబ్బే! నువ్వు నన్ను అపార్థం చేసుకున్నావ్."

"తమ్ముడూ! నా దగ్గర కొయ్యకు. ఇప్పటికే నీకిద్దరు ఆడపిల్లలు" అన్నాను.

వాడు చెబుదామా, వద్దా అన్న సంకోచంలో పడ్డాడు. నేను మరో సిగరెట్టు వెలిగించి ఊరుకున్నాను. కాస్సేపటికి మెల్లగా నోరు విప్పాడు.

"దసరా సెలవల్లో ఇద్దరం చిలక సరస్సు చూడడానికి ఒక పార్టీతో రంభ వెళ్ళేము. ఆనాటి వెన్నెల రాత్రిలో ఒకానొక రమ్య సమయంలో నేను ఇందిరను ఈ విషయం కదిపాను. ఇందిరా, మనిద్దరం పెళ్ళి చేసుకుందాం అన్నాను. ఇందిర కళ్ళు తాటికాయంత చేసింది.

"మనిద్దరికీ పెళ్ళేమిటి?" అంది శుద్ధ అసంభవం అన్నట్టు.

"ఏం?" అన్నాను.

"నిన్ను మనసారా ప్రేమిస్తున్నాను, ఇందూ" అన్నాను.

"నువ్వు నన్ను ప్రేమిస్తే సరా? నిన్ను నేను ప్రేమించద్దూ? అసలు మన ఊళ్ళో నన్ను ప్రేమించనివా దెవడు?" అంది నిరసనగా.

"అయితే, నన్నూ అందరితో జమకడుతున్నావన్నమాట" అన్నాను.

"కాక? నీలో ఉన్న ప్రత్యేకత ఏమిటి?" అంది పైగా.

మరి ఇన్నాళ్ళూ నాకు ఇంత చనువు ఎందుకు ఇచ్చేవు? నాతో ఇంత సరదాగా ఎందుకు మాట్లాడేవు? నే నెక్కడికి రమ్మంటే అక్కడికి నా వెంట ఎందుకు తిరిగేవు? అన్నాను కొంచెం రోషంతో.

ఇందిర నవ్వడం ప్రారంభించింది. "ఆ అడ్డగాడిదే ఇక్కడ ఉంటే నిన్ను నా దగ్గరకైనా రానిచ్చేదానినా? ఛీ మీ మొగవాళ్ళంతా ఇంతే. ఆడదాన్ని అర్థం చేసుకోలేరు" అంది.

"అవును. నిన్ను అర్థం చేసుకున్నవాడు ఆ పోకిరీ వెధవ విస్సుగాడొక్కడే. అందుచేతే గాబోలు ఆ శిష్యుడు మన ఊరే వదిలి మద్రాస్ పారిపోయేడు" అన్నాను.

ఆ రాత్రంతా ఇద్దరం మరి మాట్లాడుకోలేదు. మర్నాడు అందరం కలిసి తిరుగు ప్రయాణం అవుతూండే సమయంలో నా దగ్గరికి మెల్లగా వచ్చింది. రాత్రంతా ఏడుస్తూనే ఉంది గాబోలు కళ్ళు చింత నిప్పుల్లా ఉన్నాయి.

"నన్ను క్షమించు, రమణా! రాత్రి తెలియక ఏదేదో వాగేను" అంది.

నా కళ్ళవెంట కూడా నీళ్ళు తిరిగేయి. నాకు పెళ్ళయి ఇన్ని సంవత్సరాలైనా ఎప్పుడూ నేను మా ఆవిడని ప్రాధేయపడి క్షమాపణ వేడుకోడమే గాని, ఆమె నేటివరకూ ఒక్కసారైనా తన తప్పుల్ని ఒప్పుకోలేదు. ఒరే విస్సూ, ఆమె అలా కన్నీళ్ళతో నన్ను క్షమించూ అని నిల్చున్నప్పుడు ఏ మొగవాడు తట్టుకోగలడురా?" రమణమూర్తి ఒక్కసారి కళ్ళు మూసుకొని ఆ దృశ్యాన్ని మననం చేసుకొన్నాడు. "నేను ఇందిరను క్షమించాను. అందుకే నాటికీ నేటికీ మా స్నేహం నిల్చిపోయింది. ఆమె నా ప్రేమని తృణీకరించినా, నా కామెమీద ఈర్ష్యాభావంలేదు. నన్నే కాదు, మద్రాసులో వసంతరావు అని ఎం. ఎస్‌సి. ఆమెతో చదువుతూ ఉండేవాడుట. అతడితోనూ నాతో ప్రవర్తించినట్టే చాలా చనువుగా ఉండి చివరికి అయన్ని నిరాకరించిందట మనిషి బాగుంటాడుట కూడా. ఆమె మనస్తత్వం ఏమిటో అర్థం కాదు. పోనీ పెళ్ళి చేసుకోదా అంటే సెక్సుమీదా, వివాహాలమీదా బాహాటంగా చర్చిస్తుంది. బహుశః ఆమె ఆదర్శ పురుషుడు ఇంతవరకూ ఆమెకు దొరకలేదేమో! .... అన్నట్టు నువ్వూ ఆ రోజుల్లో మద్రాసులోనే ఉండేవాడివి కదూ ఇందిర ఎప్పుడైనా కనిపిస్తూ ఉండేదా?"

* * *

నేను మద్రాసు వెళ్ళిన కొన్ని నెలలకు ఒక పెద్ద పొరపాటు చేశాను. అదేమిటంటే ఇందిరకు ఒక ఉత్తరం వ్రాయడం — అందులో నా మద్రాస్ చిరునామా ఇస్తూ ఇక్కడ హార్బరులో మెకానిక్‌గా పని చేస్తున్నాను నువ్వు నా గురించి బెంగపెట్టుకోకు, నే నెక్కడున్నదీ బ్రహ్మకైనా చెప్పకు అని.

కాలేజీ తెరిచే రోజులలో ఒకనాడు నేను డ్యూటీనుంచి ఇంటికి వచ్చేసరికి నా పొరుగు వాళ్ళతో బాతాఖానీ వేస్తూ కనిపించింది.

"నువ్విక్కడికి కెలా వచ్చేవ్?" అన్నాను.

"ఏం? రాకూడదా? ఇక్కడ ఎం. ఎస్‌సి.లో సీటు దొరికిందోయ్ మొద్దూ" అంది.

"హతోస్మి" అనుకున్నాను.

ఆమె మేనమామ ఆ ఊళ్ళోనే ఉంటున్నాడట. అతని ఇంట్లో ఈమె బస. అతను త్యాగరాయనగరలో ఉంటున్నాడు నేను షావుకారు పేటలో, అయినా వారానికి రెండు సార్లయినా వచ్చేస్తూ ఉండేది. ఇద్దరం కలిసి సాధారణంగా బీచికి పోతూ ఉండేవాళ్ళం. ఒకనాడు బీచిలోనే నాకు వసంతరావును పరిచయం చేసింది.

"మిమ్మల్నెక్కడో చూసినట్టుంది" అన్నాడు కాస్సేపటికి జ్ఞాపకం చేసుకుంటూ. "అనాథబాల నాటకంలో హీరో వేసింది మీరేకదూ?" అన్నాడు.

అవుననకతప్పలేదు నాకు. ఆ సాయంత్రమంతా నాతో మాట్లాడలేదు ఆమె. తన ఇంటికి తీసుకువెళ్ళింది. గది తలుపు దగ్గరగా నొక్కి నన్ను కూర్చోపెట్టింది,

"అయితే ఇక్కడా మొదలుపెట్టేవూ? ఇన్నాళ్ళూ ఇక్కడికి కొచ్చిన తర్వాత బాగుపడుతున్నా వనుకున్నాను" అంది.

"ఎందుకలా ఊరికే గోల చేస్తావ్? నాటకంలో వేషంవేస్తే తప్పా అందులోనూ హీరో వేషం! ఇందులో చిన్నతనం ఏముంది?"

"నేను హీరో సంగతి మాట్లాడడంలేదోయ్. హీరోయిన్ సంగతి. నువ్వు నాటకంలో ఊరికే చేరేవంటే నేను నమ్ముతానా? ఎవ తైఆది" అంది కళ్ళెగరేస్తూ

వసంతరావు ఆక్షణంలో నాకెదురుగా కనుపిస్తే వాడిపీక నులిమేసి ఉండును. భగవంతుడు ఈ స్త్రీకి ఇన్ని తెలివితేటలు ఎందుకు ప్రసాదించేడా అని తిట్టుకున్నాను.

"ఇదుగో ఇందూ! తలవెంట్రుక పట్టుకొని మనిషిని వస్తావంటావు నేను నాటకంలో వేషం వెయ్యడానికి, నువ్వన్నదానికి ఏమైనా సాపత్యం ఉందా?" అన్నాను.

నేనన్నది ఆమె వినిపించుకొన్నట్టు లేదు, "ఎవ తె" అన్నది మళ్ళీ. "ఎవ్వరూ లేదంటున్నాను" అన్నాను.

"సరే, నేను కనుక్కోలేనని అనుకున్నావా?" అంది.

[illegible] ప్రయత్నిస్తున్నాను. [illegible] అడిగింది: "ఆ నాటకంలో హీరోయిన్ [illegible]. [illegible] మీరు కాస్త అతడికి చెప్పు.

"ఆమె పేరు ప్రియదర్శిని. ఆయన ఉండే పేటలోనే ఉంటూంది. [illegible]

[illegible] వరదాయే. ఏం వేస్తే, ఇవాళ ఈ ఎండలో ఊరంతా తిరిగే బదులు ఆమె ఇంటికి వెళితే, బాగా కాలక్షేపం అవుతుంది. ఊసుపోతుందో" అన్నది ఇందిర.

"ఊసుపోతుందేమో కాని ఆమె ఇల్లెక్కడుందో నాకు తెలీదు." అన్నాను.

"నాకు తెలుసు" అన్నాడు వసంతరావు. నేనెన్నో అటంకాలు పెట్టడానికి ప్రయత్నం చేశాను కాని లాభం లేకపోయింది. ఆమె ఇంటికి వెళ్ళాం. లోపల ఎవరో తబలా వాయిస్తున్నారు. మా నాటకం డైరెక్టరు కేశవరావు తదిగిణతోం తలాంగుతోం అంటున్నాడు. ప్రియదర్శిని గజ్జెల చప్పుడు వినిపిస్తున్నది.

"అలుపు తట్టు మన ముగ్గురిలో నువ్వే పరిచయస్థుడివిగా?" అంది ఇందిర హేళనగా

[illegible] కట్టాను. లోపల శబ్దాలన్నీ ఆగిపోయాయి. గజ్జెల చప్పుడు క్రమంగా మాదగ్గరికి వచ్చింది ప్రియదర్శిని కళ్ళు నన్ను చూడగానే మెరిశాయి "హల్లో డార్లింగ్" అందిగానీ అప్పుడు నావెనుక ఉన్న ఇద్దరినీ చూసి నాలుక కరుచుకుంది.

ఆరాత్రి ఇందిర నాతో పెద్ద వ్యాసం [illegible] "నీకింకా ఇరవై ఏళ్ళయినా నిండుగా లేవు. [illegible] జీవితం ఎటువంటి [illegible] కోరికలే లేవు? [illegible] అంది. [illegible]

భగవంతుడు దయామయుడు. [illegible] తప్పుచేసే [illegible]. ఆమె సాన్నిధ్యంలో క్షేమంలో ఉండే ఎలుకమాదిరి [illegible] నాకు లోపల ఒక కన్ను చూపించాడు, మా నాటకం డైరెక్టరు కేశవరావు ఆంధ్రదేశం అంతా పర్యటన [illegible] వెళ్ళాడు ప్రియదర్శిని మద్రాసు వదిలి రానంది. కాకినాడనుంచి శ్యామల అన్న అమ్మాయిని నాయికగా కుదుర్చుకున్నారు. స్టేషనుకు ఇందిర, వసంతరావు నాకు వీడ్కోలు ఇవ్వడానికి వచ్చారు. ఇందిర కళ్ళలో నీళ్ళున్నాయి. "[illegible] ఏడుస్తావు? రెండు నెలలు [illegible] తిరిగి మళ్ళీ వచ్చేస్తాను" అని ఓదార్చాను. వసంతరావును [illegible] పిలిచి "మళ్ళీ మనం కలుసుకుంటామో, కలుసుకోమో. [illegible] ముందుగానే అందుకోండి. మీరు చాలా అదృష్టవంతులు మా ఇందులాంటి భార్యని పొందగలిగేవారు బహు కొద్దిమంది" అన్నాను ఆయన సిగ్గుపడ్డాడు.

"[illegible] కోరికా నెరవేర్చమని భగవంతుణ్ణి ఇద్దరం ప్రార్థిద్దాం" అన్నాడు ప్రేమతో ఇందిరవైపు చూస్తూ.

[illegible] కనుమరుగయ్యేవరకు ఇందిర చేతిఊపుతూనే ఉంది.

మేము నాటకప్రదర్శనలిచ్చుకుంటూ కాకినాడ చేరేసరికి ఒకనెల పట్టింది. కాకినాడలో మెల్లగా శ్యామలతో ప్రస్తావన [illegible]

"శ్యామలా! నాకు తిరిగి మద్రాసు వెళ్ళాలని లేదు. ఇక్కడ నీకు తెలిసిన వాళ్ళెవరైన ఉంటే నాకో ఉద్యోగం ఇప్పించకూడదూ? ఈ ఊరిలోనే ఉండిపోతాను" అన్నాను.

"[illegible]" అంది అమె.

నాటకం వేసిన మర్నాడు ఓక సినిమాహాలు ప్రొప్రైటరు దగ్గరికి వెళ్ళమంది. నేను వెళ్ళాను. ఆయన నన్ను ఏం చదువుకున్నావు అన్నాడు.

"బి. ఏ. ప్యాసయ్యాను" అన్నాను తొణకకుండా. "చూడబ్బాయి, మా సినిమాహాల్లో మేనేజరు పోస్టు ఖాళీగా ఉంది. అంతా కలిపి నెలకి 100 రూపాయలిస్తాను. శ్యామల రికమండేషన్ నేను కాదనలేను. బి. ఏ. [illegible] నాలుగు ఇంగ్లీషు ముక్కలు [illegible]" అన్నాడు.

కాకినాడలో కూడా నా స్వేచ్ఛ అట్టేకాలం సాగలేదు. ఒకనాడు రెండో ఆటకు శ్యామలతో చివరి వరుసను కూర్చొని సినిమా చూస్తున్నాను. సినిమా ప్రారంభమయాక చీకట్లో వచ్చి మా ముందు వరుసలో కూర్చుంది ఇందిర. కొత్తగా కళ్ళజోడొకటి పెట్టుకుంది. నేను పోల్చుకోలేకపోయాను. సినిమా అవుతూంటే అమె జుత్తు పట్టుకొని లాగేను. శ్యామల తల్లో [illegible] పువ్వొకటి తీసి అమె ఒళ్ళోకి విసిరేను. ఇంటర్వెల్లో దీపాలు వెలగగానే కోపంతో వెనక్కు తిరిగి నన్ను చూసి నిర్ఘాంతపోయింది. చాలా సేపు ఎవరం మాట్లాడలేదు. చివరికి నేనే గొంతుక సవరించి శ్యామలతో "ఈమె ఎవరో తెలుసా?" అన్నాను.

"మద్రాసులో మీతో స్టేషనుకి వచ్చింది కదూ?" అంది శ్యామల.

"ఇద్దరూ మాట్లాడుతుండండి. ఇప్పుడే వస్తాను" అని లేచి నేను [illegible] దీపాలు ఆరేక హాలులోకి వచ్చాను, శ్యామల సీటులో లేదు.

"శ్యామలేదీ?" అన్నాను.

"ఇంటికి పంపించేశాను పద" అంది ఇందిర.

ఆ మర్నాడే నా సామాను తనఇంటికి మార్పించింది. ఈఏర్పాటు ఆమె తల్లికి, తండ్రికి నచ్చలేదు. నాకూ నచ్చలేదు. అయినా ఇందిర ఒకరి అభిప్రాయాన్ని ఏనాడూ అడగదు. ఆమె తల్లిదండ్రి నాతోనే వారు తన వేదన వెళ్ళబుచ్చుకున్నారు.

"చూడు నాయనా! నాకు ఇందిర ఒకటీ, నువ్వొకటీ కాదు. నిన్ను చిన్నతనంనుంచీ నాకొడుకులా భావించుకుంటున్నాను. అందుచేత నీతో మనసువిప్పి మాట్లాడే హక్కు నాకుంది. నువ్వు మరోలా భావించవద్దు. ఇందిర ఇక్కడచేస్తున్న ఉద్యోగం కాలేజీలో. కాలేజీ కుర్రాళ్ళ సంగతి నీకు తెలుసు....మరీ....నీ బుద్ధి కొంచెం మంచిదికాదు. ఇటువంటి పరిస్థితులలో నువ్వు మాతోబాటే ఉంటే వయసుగుర్రాలు నాలుగు మాటలు అనుకుంటారేమోనని దిగులుగా ఉంది. ఎవరైనా నువ్వు నాకేమవుతావంటే ఏమని చెప్పను?"

నిజమే! నన్నప్పుడే అయిదారుగురు ఈప్రశ్నే ఇంకా సూటిగా అడిగారు— " ఆవిడ నీకేమవుతారు?" అని.

"నా అక్కయ్య" అన్నాను కొందరితో. "నాకు దూరపు బంధువు" అన్నాను మరి కొందరితో. కాని ఆంధ్రదేశం పొలిమేరలు చాలా చిన్నవి. నాకామె ఈ రెండూ కాదని తెలుసుకోవడానికి వాళ్ళకు ఎక్కువ రోజులు పట్టవు. కాలేజీలో మా ఊరి అబ్బాయిలు ఒకరిద్దరు ఉండకపోరు.

ఆయన నావైపు తీక్షణంగా సూటిగా చూస్తూ అన్నారు : "భిలాయిలో నా స్నేహితుడు ఒకడు ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. మంచి హోదాలో ఉన్నాడు. నీకు కావాలంటే ఆయనకు ఒక చీటీ రాసి ఇస్తాను. ఆలోచించుకో." నేనప్పుడు ఏమీ ఆలోచించలేదు.

ఆవాళ పౌర్ణమి. ఇందిరా, నేనూ చల్లని వెన్నెల్లో డాబామీద కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నాం. నేనే ప్రస్తావన మెల్లగా ఆమెవైపు తిప్పాను.

"వసంతరావుని నువ్వెందుకు పెళ్ళిచేసుకోలేదు?"

ఇందిర నావైపు చిలిపిగా చూసింది.

"ఎందుకు చేసుకోవాలేమిటి? వయస్సులో ఉన్న స్త్రీ పురుషులు వివాహాలు ఎందుకు చేసుకోవాలి అంటే ఏమని చెప్పను? నాకంటే నువ్వు చాలా ఎక్కువ చదివేవు. అందుచేత నేను నీతో వాదించి గెలవలేను. కాని నీకో విషయం చెబుతాను విను. నువ్వు త్వరగా తగినవాడెవరినైనా పెళ్ళి చేసుకో. లేకపోతే...." అన్నాను.

"లేకపోతే?" అంది ఇంకా అలా చిలిపిగా నవ్వుతూనే.

"లేకపోతే నీకు మరి పెళ్ళికాదు. మనిద్దరి గురించి అంతా ఏమను కుంటున్నారో తెలుసా?"

"ఏమనుకుంటున్నారు?"

"నువ్వు నాకేమవుతావని అడుగుతున్నారు, తెలుసా? వాళ్ళకి నేనేమని సమాధానం చెప్పను? మీ నాన్న ఏమని చెబుతాడు? పదేళ్ళక్రితం అయితే నీ చేతులు రెండూ నా భుజంమీద వేసుకుని 'ఈమె నా ఇందు' అని ఉందును. ఇప్పుడెలా అనగలను? వయస్సుతోనే ఆ హక్కు నాకు పోయింది. ఇదంతా ఏమీ తెలియనట్టు అలా అమాయకంగా ముఖం పెట్టకు. నీ జీవితం చుక్కానిలేని పడవలాగ చేసుకోకు."

ఆమె చిన్నపిల్లలా బుంగమూతి పెట్టింది. దగ్గరగా వెళ్ళి ఆమె వీపుచుట్టూ ఒక చెయ్యివేసి రెండో చేత్తో ఆమె గెడ్డం ఎత్తాను.

"నామీద కోపం వచ్చిందా," అన్నాను జాలిగా.

"ఛీ! వదులు. ఎవరైనా చూస్తే ఏమనుకుంటారు?" అంది సిగ్గు పడుతూ. చప్పున చెయ్యి తీసేశాను. నా శరీరమంతా తేళ్ళూ జెర్రులూ పాకినట్లయింది. ఒక్కసారి వేడిరక్తం కళ్ళలోకి వచ్చేసింది. ఆ మాటలతో తల దిమ్మెక్కి డాబా చివరిని ఉన్న పిట్టగోడవైపు నడిచి చేతులతో గోడను ఆనుకున్నాను. నన్ను నేను అదుపులోకి తెచ్చుకొని వెనక్కి తిరిగి చూస్తే ఇందిర అక్కడలేదు. నేనూ, వెన్నెలా మిగిలేం.

భిలాయిలో ఇందిర తండ్రి స్నేహితుడు నిజంగా పెద్ద హోదాలోనే ఉన్నాడు. అతని బంగళా గేటు తలుపు తీసిన దగ్గరినుంచి ఆ హోదానే వేస్తున్నది. బొచ్చుకుక్క, గేటుదగ్గర ఒక మనిషి, ఇంట్లో ఒక మనిషి, తోటలో ఒక మనిషి, కారు గారేజి దగ్గర ఒక మనిషి - ఇల్లాగు మనిషి. అయ్యన ఇంట్లోలేరు. క్లబ్బులో ఉన్నారని చెప్పాడు. క్లబ్బుకు వెళ్ళాను. ఎదురుగా టెన్నిస్ కోర్టులో ఒక అమ్మాయి ఒంటరిగా సాధన చేస్తున్నది. బంతులు రెండోవైపునుంచి విసురుతున్న కుర్రాడు నన్ను చూడగానే- "అదుగో మరో బాబు వచ్చేరు. మేమ్ సాబ్" అన్నాడు.

ఆమె నావైపు తిరిగింది. "ఆడతారా?" అంది.

"రాకెట్ తెచ్చుకోలేదు" అన్నాను. "పైగా నేను మెంబర్ని కాను, ఈ ఊరికి ఇవాళే వచ్చాను."

"ఏసీ" అని, "కంపెనీలో ఉద్యోగమా?" అంది.

"కాదండి. నేను నిరుద్యోగిని. ఇక్కడ మిస్టర్ రావుగారని.... కంపెనీలో మేనేజరుగా ఉంటున్నారు. ఆయన దగ్గరికి ఒక రికమెండేషన్ తీసుకొని వచ్చాను-ఏమైనా ఉద్యోగం ఇప్పిస్తారేమోనని" చెప్పాను.

ఆమె చిన్నగా నవ్వింది. ఈ మాటు నన్ను నఖశిఖ పర్యంతం పరీక్షగా చూసింది. "రావుగారు మా నాన్నగారు" అంది. "పరిచయం చేస్తాను రండి" అని క్లబ్బులోకి దారితీసింది.

రావుగారు అప్పుడే బిల్లియర్డ్సు ఆట ఒకటి పూర్తిచేసి ఒక గ్లాసు తీర్థం త్రాగుతున్నారు. ఆమె నన్ను ఆయన దగ్గరికి తీసుకెళ్ళి "డాడీ, ఉద్యోగంకోసం వచ్చారు" అంది.

"ఏస్?" అన్నాడాయన, తన హోదానంతటినీ ఆ మాటతో కుమ్మరిస్తూ.

నేను తెచ్చిన రికమెండేషన్ కాగితాన్ని ఆయనచేతులో పెట్టాను.

అంతా చదివాక "అయాం సారీ. మా కంపెనీలో ఇప్పుడు ఖాళీలు లేవు" అని అయనవెంటనే లేచి బిలియర్డ్సు గదిలోకి వెళ్ళిపోయాడు.

ఆమె సానుభూతిగా నావైపు చూసింది. "డాడీ ఎప్పుడూ ఇంతే! విచారించకండి. మీరేం చదువుకున్నారు?" అంది.

"మెకానికల్ ఇంజనీరింగు డిప్లొమా హోల్డర్ని" అన్నాను తొణక్కుండా.

"ఇంకేం! ఎక్కడైనా ఉద్యోగం దొరక్కపోదు" అంది.

నాకో ఆలోచన తట్టింది. "చూడండి, నేను టెన్నిస్ చాలా బాగా ఆడతాను. ఈ క్లబ్బులో నాకు ఉద్యోగం ఏదైనా ఇప్పించగలరా?" అన్నాను.

ఆమె నన్ను మళ్ళీ పరీక్షగా చూసింది. "మధ్యాహ్నం మూడు గంటలకి కబురు చెబుతాను" అంటూ నవ్వుతూ "వచ్చేటప్పుడు టెన్నిస్ జోళ్ళు వేసుకురండి" అంది.

మూడు గంటలకు ఆమెవెంట మరొక వ్యక్తి ఉన్నాడు. "ఈయన మిస్టర్ శర్మ. మా క్లబ్బులోకల్లా పెద్ద ఆటగాడు. ఈయనతో ఆడండి" అంది.

భగవంతుడు నాకు భదువంటేది ప్రసాదించలేదు. కాని ఆటలో మాత్రం "విశ్వాసైనువ్వు ఏటుట వేర్పుత్వన్నా అందులో నీకు తిరుగులేదు" ఇదివరకు అన్నేవాడు. మద్రాసు, కాకినాడల్లో నాకున్న అనుభవం అంతా చూపించాను. శర్మను ఓడించడానికి నాకు ఒకగంట కూడా పూర్తిగా పట్టలేదు. ఆమె పరీక్షలో నెగ్గినట్టున్నాను. సాయంత్రం వాళ్ళ బంగళాకు తీసుకువెళ్ళి డ్రాయింగ్ రూమ్‌లో కూర్చోపెట్టింది. ఒక అరగంటలో మిస్టర్ రావుగారు వచ్చారు. "ఇవాళ నీ గురించి వాకబు చేస్తే మా వర్క్‌షాపులో ఒక ఛార్జ్‌మెన్ పోస్టు ఖాళీగా ఉన్నట్టు తెలిసింది. రేపు ఈ చీటి తీసుకొనివెళ్ళి అక్కడి ఫోర్‌మన్‌కి చూపించి ఉద్యోగంలో చేరు. నెలకు రెండు వందలు జీతం. అన్నట్టు నీ సర్టిఫికేట్లు ఏవీ?" అన్నాడు.

"నా వెంట తీసుకురాలేదండీ. కాకినాడలో వదిలేసేన్ను. అక్కడి నుండి పోస్టులో తెప్పిస్తాను" అన్నాను. ఆయనకు కొంత అనుమానం వేసింది. ఆయన ఏదో అభ్యంతరం చెప్పబోతుంటే ఆమె చప్పున లోపలి నుంచి వచ్చి "పద పద. ఇవాళ మంచి మిక్స్‌డ్ డబుల్స్ మ్యాచ్ ఒకటి మనిద్దరం ఆడాళ్ళి. వేళయిపోతూంది" అని నన్ను తీసుకుపోయింది. దాదీ ఒక దీర్ఘమైన నిట్టూర్పు విడిచినట్టు జ్ఞాపకం.

ఆమె పేరు సుశీల. ముద్దుపేరు సుశ్శీ. మనిషి నల్లగా ఉంటుంది. కాని యవ్వనం ఆమె ప్రతి అవయవంలోంచి ఊరుతూ ఉంటుంది. జుట్టు కత్తిరించేసింది. కత్తిరించకపోయినా దాని పొడుగు అంతే అంటారు కిట్టని వాళ్ళు. పెదిమలకు ఎర్రని రంగు వేస్తుంది. ఆమె ముఖం చూసిన వాళ్ళకు "కాకి ముక్కుకి దొండపండు" అన్న సామెత గుర్తు వస్తుంది. చీరలకన్నా గౌనులే ఎక్కువ వాడుతుంది. మేమిద్దరం ఇంగ్లీషుమాట దొరక్కపోతేనే తెలుగుమాట వాడుతూ ఉండేవాళ్ళం. నేను ఊర్లు చేరిన నెలకు మకాం మిస్టర్ రావుగారి బంగాళాలోకి మార్చేశాను. మిసెస్ రావుగారు ఉత్త పాతకాలపు మనిషి. ఆమె ఎప్పుడూ తెలుగులోనే మాట్లాడేది. ఆమెకు ఈ ఏర్పాటు ఎంత మాత్రం నచ్చలేదు. నన్ను చూసినప్పుడల్లా పాత తెలుగుతిట్లేవో తిట్టుకునేది. వాళ్ళ అమ్మాయిని చెడిపేస్తున్నానని ఆవిడ గొణుగుడులోని తాత్పర్యం. ఈ అభిప్రాయంలో ఆమెతో పూర్తిగా ఏకీభవించినాడు శర్మ. ఇదివరకు సుశ్శీ, శర్మా చట్టాపట్టాలు వేసుకొని తిరిగేవారట. నేను వచ్చిన తరువాత అతడి జాగా నేనాక్రమించాను. "నాకు నువ్వు ఇదివరకు ఎన్ని ప్రామిస్‌లు చేసేవు? నేనే నువ్వన్నావ్. నువ్వే నేనన్నావ్. ఇప్పుడీ విస్సుగాడొచ్చిన దగ్గరనుంచి నన్ను పూర్తిగా ఎడబెట్టేసేవు నీకిది న్యాయమేనా?" అని వాడు ఆమెతో మొర పెట్టుకుంటుంటే ఒకనాడు నేను దొంగచాటుగా విన్నాను. ఆడదాని మనస్సు అతి చంచలమన్నాడు నాలాటి అనుభవజ్ఞుడెవడో! అందుచేత నా జాగా మరొకడు ఆక్రమించకముందే కార్యరంగంలోకి దూకడం మంచిది. నాగపూర్‌లో టెన్నిస్ టూర్నమెంటులు అవుతుంటే నేనూ, సుశ్శీ భిలాయి నుంచి ఆడటానికి ఎన్నిక అయాం. నాగపూర్‌లో టెన్నిసులోనే కాక ప్రణయంలో కూడా ఆమెకు పూర్తి శిక్షణ ఇచ్చాను. మేము తిరిగి వచ్చిన కొంత కాలానికి మిస్టర్ రావుగారికి నా మీద కిట్టని వాళ్ళెవరో నాకే డిగ్రీలూ లేవని, నా పాత చరిత్రనంతా చెప్పేశారు. వర్క్‌షాపులో కూడా నాకే పనీ చేతకాదనీ, తినడం, తిరగడం తప్ప నేను మరేమీ చెయ్యడం లేదనీ ఫిర్యాదులు వచ్చాయి.

ఆయనొకనాడు రాత్రి నన్ను ఎదురుగా నిలబెట్టి అడిగాడు. అన్నిటికీ నేను నిశ్చలంగా తలఊపి, నేను చేసిన మోసం ఒప్పుకున్నాను. ఆయన కళ్ళు చింతనిప్పుల్లా చేసి "రేపటిలోగా నా బంగళా ఖాళీ చేసి వెళ్ళిపో. ఈ రోజుతో నీ ఉద్యోగం సరి" అన్నాడు.

"నా గురించి నాకట్టే విచారంలేదు. కానీ మీ అమ్మాయి గురించే ఆలోచిస్తున్నాను" అన్నాను నేను తాపీగా.

"ఏమిటీ నీ ఉద్దేశం?" అన్నాడాయన.

"అదే, ఆమె ఆరోగ్యం ఇప్పుడేమీ బాగుండడంలేదు. ఇటువంటి సమయంలో నేను వెళ్ళిపోతే ఆమె భవిష్యత్తు ఏమవుతుందో అని ఆలోచిస్తున్నాను" అన్నాను.

ఆయనకు అర్థం అయినట్టులేదు.

"చెప్పేదేదో సూటిగా చెప్పు" అన్నాడు.

"మీ శ్రీమతిగార్ని అడగండి" అని నేను ధీమాగా ఒక చిన్ననవ్వు ఆయన మీద పారేసి నా గదిలోకి వెళ్ళిపోయాను. మర్నాడు నా సూటుకేసూ, హోల్డలూ పెద్ద హడావుడిగా సర్దడం మొదలు పెట్టాను. శ్రీమతిగారు ఆయనకు కబురు పెట్టినట్టుంది. ఆఫీసునుంచి పరిగెత్తుకుంటూ వచ్చాడు. "ఇదంతా ఎందుకు సర్దుతున్నావు?" అన్నాడు ఏమీ ఎరగనట్టు.

"ఈ రోజు ఖాళీ చెయ్యమన్నారుగా? మా ఊరు వెళ్ళిపోతున్నాను" అన్నాను.

"చూడు నాయనా! ఏదో పెద్దవాళ్ళం. అప్పుడప్పుడూ కసురుకుంటాం. ఆ మాత్రం దానికి నువ్వింత నొచ్చుకుంటే ఎలా?" అన్నాడు.

"అదికాదు మీ కంపెనీ ఇస్తున్న ముష్టి జీతం నాకు చాలడంలేదు. ఈ ఊరు నేనొచ్చి సుమారు సంవత్సరం కావస్తోంది. ఒక్క ప్రమోషన్ కూడా దొరకలేదు. మరో కంపెనీ ఐతే నన్నీపాటికి కనీసం ఫోర్‌మేన్‌గా నేనా చేద్దురు" అన్నాను.

వారం రోజులు తిరక్కుండా నేను ఫోర్‌మేన్‌గా ప్రమోట్ అయాను. మరో పదిహేను రోజుల తర్వాత సుశ్శీకి నాకు వివాహ ముహూర్తం నిశ్చయించి ఆహ్వానాలు అచ్చు కొట్టించి అందరికీ పంపించేశారు.

* * *

విజయనగరం ప్లాట్‌ఫారం మీద రైలు బండి ఆగింది. సామానుతో బండి దిగుతుంటే మా బంధువొకాయన కనిపించాడు. ఆయనతో ఊళ్ళోకి పోయాను. అన్నయ్య ఇల్లు బంధువులతో కిటకిటలాడుతున్నది. కాని నాతో ఒక్కరూ మాట్లాడటంలేదు. నేను పలుకరించినా ఏదో ముభావంగా జవాబు చెప్పి తప్పించుకు తిరగడం మొదలుపెట్టారు. చివరికి విసుగెత్తి అన్నయ్యను నిలబెట్టి కారణం అడిగాను.

"ప్రయాణం బడలికలో ఉన్నావు. స్నానం చేసి, భోజనం చెయ్యి, తర్వాత చెబుతాను" అన్నాడు.

"ఆ చెప్పేదేదో ఇప్పుడే చెప్పండి. లేకపోతే మద్రాసు మెయిలు తప్పిపోతాడు. రాత్రిదాకా మరి బళ్ళు లేవు" అంది మా వదిన.

నా కంతా అయోమయంగా వుంది. ఏదో అవ్యక్త ఆవేదనతో నా మనసు బరువెక్కింది.

"విస్సూ, నా ఇంట్లో శుభకార్యం అవుతుంటే ఇటువంటి వార్త చెప్పవలసి వస్తుందని నేనెప్పుడూ అనుకోలేదు. ఏంచేస్తాం అంతా ఆ భగవత్సంకల్పం. నిన్ననే కాకినాడనుంచి వార్త వచ్చింది. ఇందిర ఆత్మహత్య చేసుకుందిట.

యాంత్రికంగా నా శరీరం ఆ రాత్రికి ఇందిర ఇల్లు చేరుకుంది. లోపల నుంచి ఆమె తల్లి ఏడుపులు వినిపిస్తున్నాయి. అరుగుమీద నిస్సహాయంగా తండ్రి కూలబడి ఉన్నాడు. అతని చుట్టూ నలుగురు కూర్చుని ఆయన్ను ఓదారుస్తున్నారు. నన్ను చూడగానే గట్టిగా కావలించుకుని బావురుమని ఏడ్చాడాయన. "పుట్టిన నాటి నుంచి నా ఇందుని ఈ గుండెల మీద పెంచేను నాయనా!" అన్నాడు. "ఏనాడూ ఆమెను పల్లెత్తుమాట అని

ఎరుగను. అడిగిన వస్తువును ఎందుకూ అనకుండా తెచ్చిపెట్టేవాణ్ణి. నా కన్నతల్లి ఎందుకు చచ్చిపోవాలి? నేనే పాపంచేశానని ఈముసలి వయసులో నాకీ శిక్ష? చెప్పు నాయనా చెప్పు! నువ్వైనా తీర్పు చెప్పు. నా తల్లి నా క్షేమ దుకి దండన విధించాలి? తన కష్టం ఏమిటో నాతో చెప్పుకోకూడదా? తన కేం కావాలో నన్నడగ కూడదా? లేక నాలోనే ఏమైనా లోటుపాట్లుంటే నన్ను నిలదీసి అడక్కూడదా? చచ్చి నన్నెందుకిలా సాధించాలి? నేనేం చేశానని? చెప్పు నాయనా చెప్పు నేనేం చేశానని?" అని వాపోయాడు. అర్థ రాత్రిదాకా అలా ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లి నిద్రపోయా రిద్దరూ.

బరువైన గుండెతో ఇందిర గదిలోకి వెళ్ళాను. టేబిలుమీద ఆమె డైరీ అంతా చదివాను. ఎక్కడా ఏమీ కారణం కనిపించలేదు. డ్రాయర్లు వెతుకుతే ఒకచోట ఉత్తరాలకట్ట ఒకటి కనిపించింది. ఉత్తరాలన్నీ ఓపికతో సాంతంగా చదివాను. అందులోనూ ఏమీ తెలిసీ రాలేదు. గదిలోంచి తిరిగి వచ్చేస్తూ ఉంటే ఆమె మంచం పక్కన కిటికీమీద వెన్నెల్లో ఏదో తళుక్కుమని మెరిసింది. దగ్గరగా వెళ్ళి చూశాను. అది నేను ఇందిరకు పంపించిన నా పెళ్ళి శుభలేఖ. అప్రయత్నంగా నా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. ఆ శుభలేఖ చూడగానే ఆమెకు తన వివాహం సంగతి గుర్తుకు వచ్చి ఉంటుంది. ఈ వయసులో తనకు ఇక వివాహం కాదేమో అని బెంగ పెట్టుకుని ఒకానొక మానసిక దౌర్బల్యంలో లేబరేటరీలోని ఆ విషద్రావకం త్రాగేసి ఉంటుంది. అంతకన్నా వేరే ప్రబల కారణం నాకేమీ కనిపించలేదు. ఎన్ని చదువులు చదివితేనేం? అవివాహిత ఆడదేగదా అనుకున్నాను.

ఈ ఘటనతో నా ఉత్సాహమంతా చచ్చిపోయింది. బరువయిన గుండెతో మళ్ళీ తిరిగి చేరుకున్నాను, నా కాబోయే మామగారి బంగళా

అంతా చీకటిగా ఉంది. అంతా నిద్రపోతున్నారు. నా అడుగుల సవ్వడి విని బంగళా కుక్క రెండు మూడు సార్లు ప్రేమ పూర్వకంగా మొరిగి నా వెనకే తోకాడించుకుంటూ హాల్లోకి వచ్చింది. స్నానంచేసి భోజనంచేసి మేడ మీదకి వెళుతూంటే బట్లరు ఒక కవరు తీసుకొచ్చి ఇచ్చాడు. "నిన్ననే ఇది పోస్టులో వచ్చింది సార్" అన్నాడు. కవరు జేబులో పెట్టుకుని మెల్లె క్కాను. ఆ రాత్రి ఒంటరిగా ఉండటానికి దిగులేసింది. సుశీ గదిలోకి దారితీశాను. ఆమె గాఢంగా నిద్రపోతున్నది. బెడ్‌లైట్ ఇంకా వెలుగుతున్నది. జారిపోయిన ఆమె పైట బయటనుండి వీచే చల్లటి గాలికి నేల మీద రెప రెప కొట్టుకుంటున్నది. గుండెల మీద ఏదో ఉత్తరం. ఆ ఉత్తరం నుంచి సెంటు వాసన మహాఘాటుగా నా ముక్కుపుటాలను సోకుతున్నది. మెల్లగా ఆ ఉత్తరం తీశాను. లైటుకాంతిలో చదివాను. "నా డార్లింగ్ సుశీకి, ఆమె పాదాలకింద ధూళి శర్మ రాసుకున్న ప్రేమలేఖ ..." అని మొదలయిందా ఉత్తరం. చిరాకుతో ఈ ఉత్తరాన్ని టేబిలుమీద పారేశాను. బయట మబ్బులు బరువెక్కి జల్లు ప్రారంభమయింది.

కిటికీ తలుపులు మూశాను. నా కాబోయే భార్య నిద్రలో "ఏమన్నా వాడు ఇంకో రెండు రోజులదాకా రాడులే!" అని కలవరిస్తున్నది. మంచం మీదినుంచి ఆమెను లేపబోతూంటే జేబులోనుంచి బట్లరు నాకిచ్చిన కవరు మంచం మీద పడింది. విసుగ్గా ఆ కవరు మీద చిరునామా చూశాను. ఇందిర దస్తూరీతో వ్రాయబడ్డ చిరునామా అది. చప్పున మంచం మీద కూర్చుని కవరు చించాను.

ఒక ఎండిపోయిన ముద్దబంతి పువ్వొకటి అందులో ఉంది. మరేమీ లేదు.



## అడవిలో నీతో

చీకట్లో బావుంటుంది
నాకంటూ నీవొకరుండీ
నా చేతిని నీ చేయుంచీ
ఆ దట్టపుటడవిదారిలో
లోలోకానికి పోతూవుంటే
చీకట్లో బావుంటుంది
నాకంటూ నీవొకరుంటే.
అందాకా వెలిగిన సూర్యుడు
కొండ వెనుక మరుగవుతుంటే
అయ్యో! నా రాజని వగచీ
ఆకాశం ఎరుపోతుంది
ముసురుతున్న చీకటి మొగలో
మూగకొండ నిలబడుతుంది
ఏ పిట్టో క్రీరని అరచీ
ఆ తట్టుకు వెళిపోతుంది
దూరంగా గలగలమంటూ
నీటిబుగ్గ పిలుపిస్తుంది
మీతోటే వస్తానంటూ
కొండగాలి వెంటొస్తుంది
కోయిలమ్మ కోయని వలపుల
రాయబార మంపిస్తుంది
వెదురు పొదల వేణువులూది
అడివిగాలి జోకొడుతుంది.
కీచురాళ్ళ విషాదగీతిక
వింతలయల అలరిస్తుంది
నాకంటూ నీవొకరుంటే
చీకట్లో బావుంటుంది
నల్లమబ్బు నేపథ్యంలో
తెలతెల్లని కొంగలబారు
నీ కుంచెకు దొరకం మేమని
వేగంగా పరుగెడుతుంది
ఆకుపచ్చలోయవాలులో
లేతచివురు పచ్చిక కోసం
నలుపు తెలుపు గొర్రెల మంద
పైకిపైకి పోతుంటుంది.
నీటిగాలి మా బావుందని
తాటితోపు తలలూస్తుంది
మాఊళ్ళో మీరెవరంటూ
నెమలిజంట ప్రశ్నిస్తుంది.
నీటిమబ్బు గద్దిస్తుంది
వానచినుకు ముద్దిస్తుంది
ముత్యాల్లో తడిసీ మురిసీ
పుడమితల్లి పులకిస్తుంది
తడిపొడిగా నువ్వూ నేనూ
జడివానకు బందీలైతే
వెర్రివాళ్ళు తడిసేరం
మర్రిచెట్టు నీడిస్తుంది
ఎక్కడిదో టక్కరి పిడుగు
దడదడమని జడిపిస్తుంటే
గుండెలవిసి నువ్వూ నేనూ
కౌగిట్లో కరుచుకుపోతే
మెరుపు తీగె దీవిస్తుంది
అడివంతా హర్షిస్తుంది
నాకంటూ నీవొకరుండీ
నాచేతిని నీ చేయుంచీ
నా ఎదపై నీ శిరసుంచీ
ఆదట్టపుడవి దారిలో
లోలోకానికి పోతూవుంటే
చీకట్లో బావుంటుంది
నాకంటూ నీవొకరుంటే.

— కనకప్రసాద్
*Clemson, SC*

## పొడుపు కథలు

1. మానులో మాను పుట్టి మడిని చక్కంబుట్టి తినరాని పండు బుట్టె
2. సూర్యుడు చూడని గంగ చాకలి ఉతకని మడుగు

కుమ్మరి కోటిలింగం, ప్రత్తి పాపమ్మ, తైలం చిన్నయ్య కలిసి కాపురముంటారు

పైకి చూస్తే కాయ, పగలగొడితే బొమ్మ

— వేడిచర్ల సూర్యప్రకాశరావు, రామరాజులంక

జవాబులు 1. వంటచెరకు 2. కొబ్బరి నీళ్ళు 3. దీపారాధన 4. ప్రత్తికాయ

**MATRIMONIALS..SEPTEMBER 1992**

**F92104601:** South Indian Brahmin parents invite correspondence from Doctor/PhD for their daughter lawyer, 27 yrs, 5'4"

**F92104701:** Telugu Brahmin parents invite alliance from Brahmin boy with professional education from US for their 22 year old US raised engineer daughter. Interests include outdoor sports and performing arts......

*******************************

Matrimonial enquiries and Info. 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent so that we can forward to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences arising out of this column.**

*******************************

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters daughters and sons) the matrimonial ad will appear for three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch (any number ofl batches allowed) a written request has to be made. This is only to avoid repetition for a longer period of time. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family members. Please request them to become members.**

*******************************

**Coding: 1st ltr. M or F. Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No. of times appeared.**

*******************************

"చూశారా ఈ చీర కట్టుకుంటే ఇప్పుడు మీరు వలభై ఏళ్ళ వాళ్ళలా కన్పడుతున్నారు" అన్నాడు ఒకావిడను షాపులోని వ్యక్తి.
"అయితే ఈ చీర నాకొద్దు తీసేసుకో. నా వయస్సు ముప్పయ్యేళ్ళే" అంటూ కోపంగా విసిరిగొట్టిందావిడ.

—జీడిగుంట నరసింహమూర్తి


Dr. Vijaya Radhakrishna, M.D., F.A.A.P.
announces with pleasure
the association of
Dr. Subramanyam Ganti, M.D., F.A.A.P.
in her Pediatric Practice
on July 6th, 1992

155 Stelton Rd.
Piscataway, NJ 08854
(908) 752-8442

Williamsburg Commons
Aver Court Bldg. 8B
East Brunswick, NJ 08816
(908) 390-7552






and no investment opportunities such as these, for NRIs.

Bank of Baroda offers you various investment opportunities with HIGH RETURNS and SECURITY.

FCNR Accounts
1. Deposit can be kept in currency of your choice i.e. US $, UK £, DM, Jap ¥
2. Deposit will be free from fluctuations in the rate of exchange.

NRE Accounts
1. Interest rate up to p.a. for deposits depending upon the period of deposit.
2. Various schemes available to suit individual needs.

• *Loan/Overdraft facility can be availed of • Tax benefits available • No ceiling on investment amount • Deposit/Interest fully repatriable.

Bank of Baroda also offers portfolio management services to enable NRI's to make investments in India.

For further details please contact:
Bank of Baroda
(A Government of India Undertaking)
1, Park Avenue, New York N.Y. 10016 U.S.A. Tel. No. 212-578-4550

# DAMA VENKAIAH ASSOCIATES



TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)
EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations


# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

## ఆమె బాపు గీసిన బొమ్మలా వుంది.

**వీధి వాకిట్లో నిలబడి చారెడేసి కళ్ళతో అతని కోసం ఎదురుచూపులు చూస్తూన్న ఆమె పున్నమి చందమామలా వుంది.**



# శిక్ష

తీసపాటి చంద్రశేఖర్

'లతా! ఎంతసేపు అలా వీధి వాకిట్లో నిలబడి ఎదురుచూస్తావే పిచ్చి తల్లీ. వీధి చివరికి వచ్చి వవాడు ఇంట్లోకి రాకుండా వుంటాడా!' అంటూ పళ్ళెంలోని బియ్యం ఏరసాగింది అత్తగారు ధనలక్ష్మి.

'పాత రోజులు గుర్తుకు తెచ్చుకోవోయ్! మన పెళ్ళయిన కొత్తలో నన్ను ఆఫీసుకు పంపించి అక్కడే అరుగుమీద సాయంత్రం దాకా నా కోసం ఎదురుచూపులు చూస్తూ నువ్వు పడిన అవస్థ గుర్తుకుతెచ్చుకో. పెళ్ళయి వారం రోజులైనా కాలేదు. పిల్లకెలా వుంటుంది మరి!' అంటూ చదువుతున్న పేపరులోంచి దృష్టి మరల్చకుండా వార్తలు చదువుతున్నట్టుగా మాట్లాడేసాడు భూషణం.

భర్త మాటలు ధనలక్ష్మిని ముప్పై ఏళ్ళు వెనక్కి నెట్టే ఆమె పెదవుల్లో చిన్న తియ్యటి షాక్ పుట్టించి, ఒళ్ళు జలదరింపచేసి వర్తమానంలోకి తీసుకొచ్చి దింపాయి.

లత నెమ్మదిగా తన పడక గదిలోకి చేరుకుంది. మంచంపై నడుం వాల్చింది. ఏమీ తోచనిదానిలా అటూ యిటూ దొర్లింది. నిలువుటద్దం ముందు నిలబడి తనని తాను పరిశీలనగా చూసుకుంది.

ఎదురుతెన్నులు చూసి చూసి అలసిపోయిన కళ్ళు నీరసంగా కన్పించాయి.

ఆమె దృష్టి ప్రక్కనే వున్న ఫోటో ఫ్రేం మీద పడింది. మహారాజులా గర్వంగా నవ్వుతూ తన వంకే చూస్తున్న భర్త ముఖం చూసింది. సిగ్గుతో ముఖానికి అరచేతులు చాటువేసి తల దించుకొంది. మళ్ళీ చూసింది. అతనలాగే నవ్వుతున్నాడు.

ఆఫీసుకు వెళ్తూ వెళ్తూ చెప్పిన అతని మాటలు గుర్తుకొచ్చాయి.

"సూర్యుడుండగానే ఇంటికి చేరుకుంటాను. ఇద్దరం కలిసి నీరెండలో గువ్వల్లా హాయిగా ఎగిరిపోయి, మహారాజ భవనంలాంటి సినిమా హాల్లో సెటిలయిపోయి, అట్నుంచి అటే స్టార్ హోటల్లో భోజనం.....ఆపైన......."

ఆపైన సిగ్గుతో అతని మాటలు గుర్తుచేసుకోలేకపోయింది. అరవిరిసిన అలివ కాస్త మొగ్గలా ముడుచుకుపోయింది.

మళ్ళీ బయట వాకిలిలోకి వచ్చి, ఎదురుచూపులు చూడసాగింది.

"పల్లబడ్డాక ఎక్కడికైనా వెళ్దామని చెప్పి వెళ్లాడేంటమ్మా రామకృష్ణుడూ!" నిప్పులు కక్కుతూన్న పొగాకు చుట్టని పెదాల మధ్య అతి లాఘవంగా త్రిప్పుతూ అడిగాడు భూషణం.

నిరుపేదకట్టు కమ్ముకొస్తున్న ఆ తరుణంలో ఆ తరుణి ముఖం సిగ్గుతో రవి బింబంలా మారింది.

"వాడొక బడుద్దాయమ్మా. ఆఫీసుకి పోయాడంటే వాడికి ఆకలితో బాటు ప్రపంచమంతా కూడా మరుపుకు వచ్చేస్తుంది. వచ్చాక నేను మంద లిస్తానులే. నువ్వు లోపలికి వెళ్ళమ్మా"

అంది ధనలక్ష్మి.

ఉస్సూరంటూ లోనికి వెళ్ళి మంచం మీద వాలిపోయింది లత. ఆమెలో నిరాశ పూర్తిగా ఆవహించుకుంది. నిట్టూర్పులతో అక్కడి వాతావరణమంతా వేడిగా మారిపోయింది.

భూషణం భార్యకి దగ్గరగా వచ్చాడు.

"జ్ఞాపకం వుందా ఆరోజు" అన్నాడు నవ్వుతూ.

"ఆ. చాలా బాగా వుంది. ఎందుకట ఇప్పుడా విషయం" అంది ధనలక్ష్మి.

"అమ్మాయ్ లతా!" అంటూ కోడలి గదివైపు నడిచాడు భూషణం.

* * *

"రామకృష్ణుడు గారెవరండీ ఇక్కడ?" అంటూ ఆఫీస్‌లోకి ప్రవేశించాడొక వ్యక్తి.

కుడిఎడమల ఫైళ్ళ మేరుపర్వతాల మధ్య అస్తమిస్తున్న సూర్యుడిలా కూర్చుని వున్నాడు రామకృష్ణుడు. ఫైళ్ళ మధ్యలోంచి తల బయటకు పెట్టి "ఎవరూ!" అంటూ తొంగి చూసాడు.

ఆ వచ్చిన వ్యక్తి ఒక ఉత్తరం రామకృష్ణుడికిచ్చి నిలబడ్డాడు. ఉత్తరం మడత విప్పి చదవడం మొదలుపెట్టాడు రామకృష్ణుడు.

"మిస్టర్ రామకృష్ణుడూ! ఏ దొంగ కోసం ఇన్నాళ్ళూ మా డిపార్ట్‌మెంట్ వేయి కళ్ళతో గాలిస్తోందో, ఆ పేరుమోసినగజదొంగ చండీరాణి ఉరఫ్ లతాదేవిని మీరీమధ్యనే వివాహమాడారని తెలిసింది. ఆమెను ఇప్పుడే అరెస్టు చేశాం. మీరూ ఆమె మూఠా మనుషులన్న అనుమానంతో మీకిస్తున్న అరెస్టు వారెంటిది. ఈ నేరానికి మీకు శిక్ష ఏమిటో తెలీదనుకుంటాం. కదలడానికి వీలు లేకుండా బంధించి ఊపిరిసలపకుండా ఒళ్ళంతా వాతలుపెట్టే ఆమె తాలూకు రహస్యాలన్నీ మీ

"అబ్బబ్బ! మా పిల్లలకి స్కూలు ఫీజులు కట్టలేక నానా ఇబ్బందులూ పడుతున్నానయ్యా!"
"అలాగా! అయితే ఓ పని చెయ్యి"
"ఏమిటి?"
"నువ్వే ఓ స్కూలు పెట్టెయ్యి!"

# SUNIL V. KOPPAR

(Certified Public Accountant)
(New York & New Jersey)

* Accounting Services for New & Established Business
* Tax Services - Planning, Return Preparation for Businesses & Individuals, Representation in Tax Audits
* Financial Statement Preparation & Certification
* Computer Accounting System - Installation, Training & Support
* Top Notch Experience, Quality Service, Competitive Rates

**Please Call: (908) 679-0479**

## Livingston Pediatrics

(Limited to infants, children & adolescents)

### RAMALAKSHMI YERRAMILLI M.D.

By Appointment

345 Livingston Ave.
New Brunswick
NJ 08901

(908) 246-7171

85 Brunswick Wood Dr.
East Brunswick
NJ 08816

(908) 238-6644

**Weekend and Evening Hours Available**

YOUR INDIAN LIAISON
ASSIGN US, WE DO IT BETTER

## PACIFIC CONTRACTS, INC

* **Imports/Exports**
* **Offshore Manufacturing**
* **Offshore Film Production**

Parsippany Plaza Offices
239 New Road, Unit C-3
Parsippany, NJ 07054

Tel: (201) 808-3323, Fax: (201) 808-7016
Tlx: 7101104027

**Srinivas Polavarapu**

# KAMALA

*Food & Spices of Asia*

251 FRENCH STREET (ROUTE 27)
NEW BRUNSWICK, NJ 08901

**(908) 246 - 8262**
**Y.S. MURTHY**

* Full line of Indo-Pak & West Indies Groceries
* Jewelry, Semi-Precious Stones, Crystals
* Full range of video movies in Telugu, Hindi, Tamil, Malayalam, Kannada and Bengali
* Fresh Vegetables on Tuesdays & Fridays

************************************************

**Please bring this AD and get 10% of your bill donated to a temple of your choice.**

************************************************

**Open Seven Days A Week**
**Rain or Shine**
**9:00 AM to 8.30 PM**

UPS Shipped on Mail Orders

ద్వారా బట్టబయలు చేయించాలనుకుంటున్నాం. కాబట్టి మీరు మాట్లాడకుండా మఫ్టీలో వున్న మా కానిస్టేబుల్ తో బాటు కారు దగ్గరకు రండి".

ఉత్తరం చదివిన రామకృష్ణుడి ముఖం పాలిపోయింది. ఒళ్ళంతా మంచు ముద్దలా చల్లబడిపోయింది.

"ఆ ఒక్క ఫైలూ పూర్తిచేసి పోరాదూ!" అంటూ ముందుకొచ్చిన ఆఫీసరు అతని చేతిలోని ఉత్తరం చదివి, కంగారుపడి ఎక్కడ తనకి కూడా ఆ ముఠాతో సంబంధం అంటకడ్తారో అని భయపడుతూ అతణ్ణి వెంటనే వెళ్లిపొమ్మని పంపించేశాడు.

తడబడుతున్న అడుగులతో బయటకు నడిచాడు రామకృష్ణుడు. బయట అంబాసిడర్ కారు ఆగివుంది. భయం భయంగా వెళ్ళి కారు దగ్గర నిలబడ్డాడు. వెంటనే కారు డోర్ తెరుచుకుంది.

దాంట్లోంచి ఒక చెయ్యి రామకృష్ణుడ్ని కార్లోకి బలంగా లాగింది. అతను తూలిపడి కారులో వున్న వ్యక్తి ముఖం చూసి ఆశ్చర్యంతో అవాక్కయిపోయాడు.

* * *

మర్నాడు యథావిధిగా ఆఫీసుకి హాజరైన రామకృష్ణుడ్ని చూసి అంతా తెల్లబోయారు.

"ఏమిటయ్యా ఇలా వచ్చేశావ్! పోలీసులు నిన్ను అరెస్టు చెయ్యలేదూ!" అంటూ ఆశ్చర్యంగా అడిగాడు ఆఫీసరు.

రామకృష్ణుడు సిగ్గుపడుతూ, "అరెస్ట్ చేసింది పోలీసులు కాదు సార్! మా ఆవిడ!" అన్నాడు.

"హా.... మరి మీ ఆవిడ దొంగ అని వ్రాశారు కదా ఆ అరెస్టు వారెంటులో".

"ఆమె నా మనసు దోచుకుని దొంగ అయిందట సార్".

"చాలా బావుందే! మరి నీ వొంటిమీద వాతలేమీ కనపడవేం?" అంటూ అద్భుత ఆశ్చర్యరసాలను కలబోసుకుని మాటలు సాగదీశాడు ఆఫీసరు.

"అవి....అవి కనబడని ముద్రలు సార్" అంటూ సిగ్గుతో మెలికలు తిరిగిపోయాడు రామకృష్ణుడు.

"ఆశ్చర్యంగా వుందే!!" అంటూ ఆఫీసర్ తో బాటు అంతా కోరస్ పాడారు.

### అహింసావాది

ఓ సభలో రెచ్చిపోయి ప్రసంగిస్తోంది వెంకటలక్ష్మి.

"నేను నిజమైన అహింసావాదినని గర్వంగా చెప్పగలను"

"మరి చెప్పెందుకు చేతకున్నట్టో?" సభలో నుండి వినిపించింది.

– పద్మశ్రీ, మాణిక్యారం

# పందెం

— బొజ్జా సత్యనారాయణ



ఓలి! సోములమ్మా! బేగో రాయె నొర్జమొచ్చి నాగుంది" అంటూ ఎర్రినాయుడు చిరాగ్గా కేక లేసేడు.

సోములమ్మ వచ్చే జాడ కనిపించలేదు. నాయుడు నిప్పులు తొక్కిన కోతిలా చిందులు వేస్తున్నాడు.

"ఏటి సేత్తన్నావేటి, నాను కంగారడిన కొద్దీ ఆల్సెం సేత్తున్నావు? పందానికి సిద్ధమయిన ఎద్దు మీద ఈగ వాలితే సహించలేక పెద్ద అట్టాసంతో తోలేశాడు.

నాయుడు పడుతున్న కంగారంతా పొరిగింటి ముసలమ్మ చూసింది. "ఏటా నాయుడూ ఊరికే మర్దల్ని అదరగొట్టేత్తున్నావు" అంది.

"ఈ ముసిల్దేటి! సొక్కంలో పుడ్కనాగ?" అని మనసులో అనుకొని "మాదే, అప్పా! బేగో ఎద్దురాయె అంటే లిబుక్కోడి పెట్నాగ లోపల్నుంచి రాట్నం నేదు" అన్నాడు విస్సుగా.

"ఏటి బాయ్యా, నీ ఆరాటం సూత్తుంటే పోతరించిన గిత్తనా సువ్వే పందెం కొట్టాగున్నావ్?" అంది ముసలమ్మ కూతురు,

"మరేటనుకున్నావ్! మా ఎద్దులంటే ఆకాసంలో మెర్పు తీగ్లే"

"అబ్బో! ఎంత ముత్తాలు సేసినా ముసలి ముఖాలు, తుర్పు కాళ్లేగా!" పెదవి విరిసింది అమ్మాయి.

"ఏటేటి, ఎంకట్నచ్చి! నా ఎద్దులు ముసిలివా? నాయన కాదే ముఖ్యం మర్క, అనుభవం కావాలే! మాం పనిలో పడితే, సూస్కో నా సావిరంగా!" అని పెదాలు చప్పరించాడు.

"సే! నీ జిమ్మడ్సోను" అంది సిగ్గు పడుతూ.

"పందే లెక్కడ్రా నాయుడూ!" అడిగింది ముసలమ్మ.

"సోదారం"

"బంగారు బగుమానం వొట్టుకొత్తావన్నమాట"

"ఆరోజు లెల్లిపోనాయి. ఇప్పుడు ఉలవలు, గంట్లు బత్తాలు బగుమానంగా ఇత్తున్నారు" అంటూ మెళ్ళో వున్న ఎర్రంచు కండువా మడత లోపల నుంచి చివళ్లు దోపి గుండెల దగ్గర నొక్కాడు జారిపోకుండా.

కర్రి ఒల్లెద్దు తల వగ్గాన్ని వెనక్కి లాగి, "కాల్లు తిమ్మిరెక్కాయేటి నుంచో నేకపోతున్నావు?" అని నాయుడు ఎద్దు సూస్తున్నసేవు సూసేడు. "ఎంకట్నచ్చి! నీ వల్ల సర్కినే సూసి నా ఎద్దు సిగ్గు పడ్తుందే. లోపకెల్లు" అన్నాడు హాస్యం జోడించి.

వెంకటలక్ష్మి లోపలకు వెళ్ళింది.

పళ్లెంలో పసుపు, కుంకుమ పెట్టుకుని బండి ముందుకు వచ్చి ఎడ్ల ముఖాల మీద నీళ్ల జల్లి, పసుపు రాస్తున్న భార్యను చూసి "అమ్మోరమ్మ నాగ! ముత్తాబైనావేటి" అన్నాడు.

"ఎద్దొచ్చేటప్పుడు సుబ్బరంగా వుండాలా!" అంది ముసలమ్మ.

# SKYLINE

## INTERNATIONAL TRAVEL CORPORATION

307 East 44th Street, Suite 514
New York, NY 10017

**LOW FARES GUARANTEED TO ANY DESTINATION WORLDWIDE ESPECIALLY T0 THE INDIAN SUBCONTINENT**

For More Information Please Call:
Mr. Vivian Rodrigues, President
Or Mel
Or Nick

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370
Fax: (212) 573-9012

Member of IATA

## A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

बैंक ऑफ़ इंडिया
(भारत सरकार का उपक्रम)

**Bank of India**
(Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

# World value of rupee

| URRENCY | UNIT | RATE IN RUPEES 11-9-1992 | 4-9-1992 | DIFFE-RENCE |
|---|---|---|---|---|
| Sterling | 1 | 58.8076 | 59.7379 | /0.9303 |
| U.S. dollar | 1 | 30.0345 | 30.1250 | /0.0905 |
| Canadian dollar | 1 | 24.6427 | 25.1671 | /0.5244 |
| Deutsche mark | 1 | 21.0650 | 21.2822 | /0.2172 |
| Dutch guilder | 1 | 18.6910 | 18.8895 | /0.1985 |
| Swiss franc | 1 | 23.7146 | 23.7954 | /0.0808 |
| Belgian franc | 1 | 1.0211 | 1.0322 | /0.0111 |
| French franc | 1 | 6.1818 | 6.2487 | /0.0669 |
| Danish kroner | 1 | 5.4435 | 5.4958 | /0.0523 |
| Norwegian kroner | 1 | 5.3135 | 5.3775 | /0.0640 |
| Swedish kroner | 1 | 5.7565 | 5.8179 | /0.0614 |
| Italian lira | 1 | 0.0275 | 0.0278 | /0.0003 |
| Austrian schilling | 1 | 2.9930 | 3.0261 | /0.0331 |
| Spanish peseta | 1 | 0.3242 | 0.3276 | /0.0034 |
| Japanese yen | 1 | 0.2429 | 0.2430 | /0.0001 |
| Australian dollar | 1 | 21.7091 | 21.7117 | /0.0026 |
| Hong Kong dollar | 1 | 3.8860 | 3.8982 | /0.0122 |
| Malaysian dollar | 1 | 12.0403 | 12.0911 | /0.0508 |
| New Zealand dollar | 1 | 16.2665 | 16.2944 | /0.0279 |
| Singapore dollar | 1 | 18.8600 | 18.9049 | /0.0449 |
| Afghan afghani | 1 | 0.6031 | 0.6016 | +0.0015 |
| Bahrain dinar | 1 | 79.5616 | 79.8860 | /0.3244 |
| Bangladeshi taka | 1 | 0.7734 | 0.7660 | +0.0074 |
| Burmese kyat | 1 | 5.2937 | 5.3180 | /0.0243 |
| Chinese R. yuan | 1 | 5.5150 | 5.5385 | /0.0235 |
| Cypriot pound | 1 | 72.6524 | 73.6373 | /0.9849 |
| Greece drachma | 1 | 0.1714 | 0.1721 | /0.0007 |
| Icelandic kroner | 1 | 0.5657 | 0.5722 | /0.0065 |
| Indonesian rupee | 1 | 0.0147 | 0.0148 | /0.0001 |
| Irani rial | 1 | 0.4884 | 0.4926 | /0.0042 |
| Iraqi dinar | 1 | 100.8546 | 100.6179 | /0.2367 |
| Irish punt | 1 | 56.6048 | 56.4985 | +0.1063 |
| Israeli shekel | 1 | 12.4707 | 12.4628 | +0.0079 |
| Kenyan shilling | 1 | 0.9011 | 0.9157 | /0.0146 |
| Kuwaiti dinar | 1 | 103.3179 | 103.7005 | /0.3826 |
| Lebanese pound | 1 | [illegible] | [illegible] | /0.0017 |
| Libyan dinar | 1 | 115.6953 | 116.6731 | /0.9778 |
| Mauritius rupee | 1 | 2.0020 | 2.0935 | /0.0915 |
| Mexican peso | 1 | 0.0100 | 0.0100 | // |
| Nepalese rupee | 1 | 0.6431 | 0.6460 | /0.0029 |
| Omani rial | 1 | 77.9105 | 78.2671 | /0.3566 |
| Pakistani rupee | 1 | 1.1999 | 1.2026 | /0.0027 |
| Philippines peso | 1 | 1.2528 | 1.3298 | /0.0770 |
| Qatari ryal | 1 | 8.2388 | 8.2772 | /0.0384 |
| Saudi Arabian ryal | 1 | 7.9968 | 8.0411 | /0.0443 |
| S. African rand | 1 | 10.9169 | 10.9929 | /0.0760 |
| Sri Lanka rupee | 1 | 0.6848 | 0.6907 | /0.0059 |
| Taiwan dollar | 1 | 1.1936 | 1.1978 | /0.0042 |
| Tanzanian shilling | 1 | 0.0938 | 0.0943 | /0.0005 |
| Thailand baht | 1 | 1.1956 | 1.1990 | /0.0034 |
| Turkish lira | 1 | 0.0042 | 0.0043 | /0.0001 |
| Ugandan shilling | 1 | 0.0254 | 0.0255 | /0.0001 |
| U.A.E. dirham | 1 | 8.1662 | 8.2107 | /0.0445 |
| Zimbabwe dollar | 1 | 6,1391 | 6.1954 | /0.0563 |

"పందెం ఒట్రాకపోతే?" అంది కుంకుమ బొట్టు పెడుతూ సోములమ్మ.

"నాట్రాకపోతే? ఏటి సేత్తనేటి?" అని ముఖం చిట్లించాడు.

"దగ్గర్కి రానివ్వరేమోరా!" అంది ముసి ముసిగా నవ్వుకుంటూ ముసలమ్మ.

"మీ అన్నా తమ్ముడికేటి వచ్చేదు" అని మూతి త్రిప్పుకుంది. ముక్కెర మెరిసింది. భర్తకు బొట్టుపెట్టి బండి కెదురుగా నిలబడింది సోములమ్మ.

కొడుకు వైపు చూసి, "సత్నాయుడూ! కూడు తిని మనోళ్యంబెట్టుకొని బేగా రాకపోతే నాను పందేలు కాడ ఒంట్రిగాడైపోతా!" అని చెప్పాడు నాయుడు.

అక్కడకు వచ్చిన స్నేహితులను బండి ఎక్కించుకొని నాయుడు బండిని పోనిచ్చాడు. బండి వీధి మలుపు తిరిగి వెళుతూంది. అరుగు మీద వాలు కుర్చీలో కూర్చున్న ప్రెసిడెంటు సింహాద్రి సర్పంలా బుర్ర ఊపుతూ "ఈయాల సూస్కో రా నా తడాకా నాయ్యాల" అని మీసం మీద చేయి వేశాడు.

బండిలో వున్న ఎర్కి నాయుడుకు ఆ మాటలు ఎడ్ల మెళ్ళో గంటల మోతలకు స్పష్టంగా వినిపించలేదు. కాని సర్పంచ్ చేష్టలు కళ్ళబడిన నాయుడు సింహాద్రి అంతర్యం పసి కట్టాడు. "ఈడోటం మాత్తుంటే పందెంలో పెమాదం తెచ్చి పెట్టాగున్నాడు" అని ఆలోచనలో ఆరాటపడుతున్నాడు నాయుడు.

"ప్రెసిడెంటు గోర్కి నీ మీదంకా గుర్రు తగ్గి నట్లేదేట్నాయుడూ" బండిలో కూర్చున్న వారిలో ఒకరన్నారు.

"ఎలచ్చన్లో ఆ దెంపు సచ్చెయ్యలేదని నానంటే మంట" అన్నాడు నాయుడు.

"ప్రెసిడెంట్జోర్కి ఎల్లకు నాయుడు. ఆదు నక్క జిత్లోడు" అన్నాడు మరొకడు.

కీడు శంకిస్తూనే "అదెత్తులు నీ కాడ సాగవు" అంటూ ఎడ్లను చురుకు చేశాడు నాయుడు.

* * * *

గంగాలమ్మ గుడి దగ్గర సంబరం జోరుగా జరుగుతూంది. దానికి తోడు సంబరానికి సమీపంలోనే ఎడ్ల పందేలు, హడావిడి. ఎర్కినాయుడు ఎడ్లను చూసి "దొరబల్ల ఎద్దు జతకు కర్రి బల్లెద్దును జత బాగా కలిపాడు. రంగులు వేరయినా కొమ్ములు రెండింటికి ఒకే మాదిరిగా గిన్ని కొమ్ములతో అందంగా కనిపిస్తున్నాయి" అని మెచ్చుకుంటున్నారు.

ఎర్కినాయుడు అప్పుడప్పుడు పందేలు నెగ్గడం వల్ల అతనికి ఎడ్ల పందెంలో గుర్తింపు వచ్చింది. దొరబల్ల ఎద్దు జతలో ఎద్దుకి వయస్సు మళ్ళి పరుగు తగ్గిపోవడం వల్ల కర్రి బల్లెద్దును కొని జత కలిపాడు. కొత్త ఎద్దు జనంలో ధైర్యంగా పరుగెత్తుతుందా లేకా పిరికి పడుతుందా అనే అధైర్యం, మరో వైపు పందెంలో ప్రెసిడెంటు సింహాద్రి తన బండికి ఏదైనా అఘాయిత్యం చేయిస్తాడా అనే మీమాంసంతో వున్నా, పైకి మేకపోతు గాంభీర్యంగా వున్నాడు నాయుడు.

సూరీడు నడి నెత్తి మీద కొచ్చాడు.

పందెం నిర్వాహకులు హడావిడిగా రోడ్డు వైపు తిరుగుతున్నారు మైకు సెట్టు బాగు చేయించటానికి వెళ్ళిన వారి కోసం.

"ఎమ్మెల్లే గోరు జీపులో వచ్చేత్తున్రు., మైకు లేదని సిట్నాడతారో ఏటో!" అన్నాడు కమిటీ పెద్దలో ఒకడు సింహాద్రి.

"ఎమ్మెల్లే గోరు యమ ధర్మరాజేటి బయ్యపడి సావాకి" అన్నాడు మరొకడు. వారి మాటలకు కొందరు నవ్వారు. అంతలో మంత్రించినట్టు నవ్వులు ఆగి పోయాయి. మేఘాల నుంచి దిగిన పుష్పక విమానంలా ఎగురుతున్న ఎర్ర దుమ్ము లోంచి ఎం.ఎల్.ఎ. గారి జీపు ఊడిపడింది. ముంచనేన ఎర్ర ధూళి దులుపు కుంటే ఎం.ఎల్.ఎ. గారు ఏమనుకుంటారోనని తమను ముంచెత్తిన దుమ్మును దులుపుకోకుండా ఆయన చుట్టూ మూగారు.

కార్యక్రమం ప్రారంభానికి ముందు ఎం.ఎల్.ఎ. గారు రిబ్బన్ను కత్తిరించారు. కమిటీ వారి వేసిన షామియానా క్రింద వున్న టేబులు దగ్గర కుర్చీలో ఎం.ఎల్.ఎ. గారు కూర్చోగానే అక్కడ పెళ్లికళ వచ్చింది. ఉలవలు, గంట్లు, తవుడు బస్తాలు మూడు టేబిలు దగ్గర వున్నాయి బహుమతులివ్వటానికి.

ఎడ్ల పరుగు పందెంలో మూడు ఫర్లాంగుల దూరం వెళ్ళి రెండవ బిరి దాటి, తిరిగి మొదటి హద్దుకు రావాలి బండి. పందెంలో పాల్గొనే వారి పేర్లు డ్రా తీశారు. కమిటీ వారు. డ్రా ప్రకారం వరుసగా పేర్లు నోట్ చేశారు.

పందెం ప్రారంభించారు. రోడ్డు మీద వున్న జనాన్ని ఇరు వైపులకు ఒత్తిగిస్తున్నారు వాలంటీర్లు. మూడు ఊక బస్తాలు వేసిన మోట బండికి ఎడ్ల జతను పూన్చి బిరి మీద నిలబెట్టారు. బండి యజమాని తొట్టిలో కూర్చుని తల పగ్గాలను వెనక్కి లాగి పట్టు కున్నాడు. కమిటీ పెద్ద ఊక బస్తాల మీద కూర్చుని రెండు ప్రక్కల కొయ్యలు గట్టిగా పట్టుకున్నాడు. పందెంలో ఎవ్వరయినా ఎడ్లను కొట్టకుండా చూడ దానికి.

ఎం.ఎల్.ఎ. గారి ఆజ్ఞతో బండి బయలుదేరడం, కమిటీ పెద్ద చేతిలో స్టాపు వాచీ బటను నొక్కగానే ముల్లు తిరగడం ఒకేసారి జరిగాయి. గేలప్ పరుగెత్తుతున్న ఎద్దుల ముందు తమ అనుచరులు ఒకరి తరువాత ఒకరు అంచెలంచెలుగా పరుగెత్తుతున్నారు. అలా పరుగెత్తడం అక్కడ వారికి ఆనవాయితీ. ఎడ్లు ఉరుకలు ఉరుకుతూ చూసేవారికి ఉత్సాహాన్ని కలిగిస్తూ రెండవ బిరి దాటి తిరిగాయి. ప్రేక్షకులు వాటి పరుగులను చూసి ఆనంద భరితులై ఈలలు, కేకలు వేస్తూ వాటికి మరింత ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్నారు. బండి మొదటి హద్దు దాటగానే తిరుగుతున్న స్టాపు వాచీ ముల్లు ఆగింది. కమిటీ వారు టైమ్ నోట్ చేశారు.

ఎం.ఎల్.ఎ గారు నిలబడి "ఇద్వెల్లొచ్చిన ఎడ్లు అర్సింపాల, పది సెకన్లకు లగెత్తాయ్!" అన్నారు.

అలాగే ఒక బండి వెళ్ళి వచ్చిన తరువాత మరొక బండిని విడిచి పెట్టారు. అలా పందెంలో పరుగెత్తిన ఎడ్ల టైములు నోట్ చేశారు. ఇంకా ఎర్కినాయుడు బండిని విడిచిపెట్టాలి. ఆయన బండిని కూడా తీసుకు వచ్చి గీత మీద నిలబెట్టారు. ప్రేక్షకులు నాయుడు ఎడ్ల పరుగులు చూడాలని కుతూహలంగా ఎదురు చూస్తున్నారు. నాయుడు పంచె కట్టు సరి చేసుకుని బండి ఎక్కి తొట్టిలో కూర్చున్నాడు. కమిటీ పెద్ద ఊక బస్తాల మీద కూర్చున్నాడు.

ఎం.ఎల్.ఎ. గారి ఆజ్ఞతో నాయుడి ఎడ్లు ముందుకు సాగి ఉరుకుతున్నాయి. దొర బల్లెద్దు ధైర్యంగా ఉరుకుతుంటే రెండవ ఎద్దు జనం వంక చూస్తూ బెదురుతూ దండె వారకు వచ్చి ఉరకలు వేస్తోంది. నాయుడు ముందుకు వంగి ఒక చేత్తో దండి పట్టుకొని, రెండవ చేత్తో ఎద్దు దండి వారకు రాకుండా దాని డొక్క మీద సరుస్తూ నిడత దగ్గరకు వెళ్ళేటట్టు తోల్తున్నాడు. ఆ ఎద్దును తోలే తీరు చూస్తున్న వారు మెచ్చుకుంటున్నారు. ఎద్దు చూపులను అవగాహన చేసుకున్న వ్యక్తి "సూహోయ్! కర్రి బల్లెద్దు దొంగ సూపు సూత్తుంది. జాగ్రత్తరోయ్!" అని కేకేశాడు ఒకడు.

ఎడ్లు ఉరకలు ఉరుకుతూ జనాన్ని రంజింప చేస్తున్నాయి. అంతలో బిగ్గరగా ఈల వినబడింది. ఈల వెంటే నల్ల బట్టలు కట్టుకున్న ఒక కుర్రాడు ఎద్దుల కంట పడ్డాడు. తక్షణమే కర్రి బల్లెద్దు బెదురుతూ తోడి ఎద్దును తోయగానే బండి ప్రక్కకు పోయి బోల్తా కొట్టింది. నాయుడు తూలి పడ్డాడు. కమిటీ పెద్ద మెలకువగా ప్రమాదాన్ని తప్పించుకున్నాడు.

బండి చుట్టూ జనం మూగారు.

